ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 190 | విజయవాడ, జనవరి 10, 1968 బుధవారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

| | సాధారణ పోస్టు ద్వారా రు. న.పై. | హామీ పోస్టు ద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 3-75 | 4-25 |
| మూడు మాసాలకు | 11-25 | 12-75 |
| ఆరు మాసాలకు | 22-50 | 25-50 |
| సంవత్సరానికి | 45-00 | 50-00 |

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

నున్నటి క్షౌరము కోసం రెండుసార్లు పదును పెట్టిన

జెనిత్ బ్లేడ్లు వాడండి.

LFE A/301, R. 25 Tk

# "ఆర్థిక రంగంలో గడ్డుకాలం గడిచిపోయినట్టే"

## అధ్యుతసభాపిలో పరిస్థితి మరింత మెరుగుపడగలదని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ ఆశాభావం

## ఆర్థిక మంత్రి ప్రకటనకు విషయ నిర్ణయ సభ ఆమోదం

### పట్టణాలలో ఆస్తులపై గరిష్ఠ పరిమితికి, సోషలిజం అమలుకు సభ్యుల సూచనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 9—

చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణల, ఇటీవలి దుర్భిక్షాలవల్ల ఏడాది దుష్ఫలితాలనుంచి మన ఆర్థిక వ్యవస్థ కోలుకున్నదని, పరిస్థితి ఇంకా క్లిష్టంగానేవున్నా గడ్డుకాలం గడిచినట్టేనని. ఇక ముందు పరిస్థితి మరింత మెరుగుకావచ్చునని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

శ్రీ దేశాయ్ చేసిన ప్రకటనపై జరిగిన చర్చలో పట్టణాలలోని ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించాలని, సోషలిజాన్ని అమలుపరచడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించినప్పటికీ, తుదకు విషయ నిర్ణయ సభ ఆయన ప్రకటనను ఆమోదించింది.

దీనితో విషయ నిర్ణయ సభ సమావేశాలు ముగిశాయి. ఇది ఎ. ఐ. సి. సి. గా మారి రేపు ఉదయం 9-30 గంటలకు అధికార తీర్మానాలపై చర్చ జరుపుతుంది.

చైనా, పాకిస్తాన్ దురాక్రమణ వెంటనే రెండు సంవత్సరాలపాటు వరుసగా సంభవించిన దుర్భిక్షి పర్యవసించిన ఆర్థిక పరిస్థితి బాగా మెరుగైన సూచనలు కనపడ్తున్నవని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు కాంగ్రెస్ విషయ నిర్ణయసంఘ సమావేశంలో తెలియజేశారు.

ఆర్థిక పరిస్థితిపై చర్చను ప్రారంభిస్తూ ఆయన పరిస్థితి "ఇంకా గడ్డుగానే" వున్నదని, అయితే, "ఇప్పుడు పరిస్థితి మెరుగైన గడ్డుకాలం గడిచిపోయిందని" తాను చెప్పగలనని వివరించారు.

ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి 820 లక్షల టన్నుల వరకు కొనసాగి కొంత మెరుగుగానే వున్నదని, వచ్చే సంవత్సరం కూడా ఎంతల పరిస్థితి ఇదే విధంగా వుండేటట్టయితే, దేశంలో ఆహార సమస్య విచారింపదగిదిగలదు ఉప ప్రధాని అన్నారు.

గత అక్టోబర్ తర్వాత ధరలు తగ్గుముఖం పట్టినవని, వార్షికోత్పత్తులు "కొంత మెరుగై" ఎగుమతులు "పుంజుకొంటున్నవి" వని ఆయన పేర్కొన్నారు.

విదేశ సహాయాన్ని గురించి ఉపప్రధాని రేఖామాత్రంగా చర్చించారు.

విదేశ సహాయాన్ని పూర్తిగా కాదనడం కూడా వివేకవంతం కాబోదని శ్రీ దేశాయ్ చెప్పారు.

కొత్త పద్ధతిని ఎందుకు చేపట్టింది. ఆర్థిక పరిస్థితిపై విషయ నిర్ణయ సంఘం ముందు మామూలుగా సమర్పించే తీర్మానాన్ని ఎందుకు వుంచనిది శ్రీ దేశాయ్ అదిలో వివరించారు.

ఆర్థిక మంత్రిగా తాను రెండు నెలలో బడ్జెట్టును సమర్పించవలసి వున్నదని. బడ్జెట్టు ఏ విధంగా వుండాలంటే అనే విషయం ఏ మాత్రం పొక్కకుండా వుండడానికి తగు జాగ్రత్త తీసుకోనవలసివున్నదని ఆయన చెప్పారు.

ఎ. ఐ. సి. సి. గత ఆరు నెలలో రెండుసార్లు ఆర్థిక పరిస్థితిగురించి చర్చించినదని. పరిస్థితిలో ఇప్పుడు పెద్ద మార్పు ఏదీలేదని ఆయన మరొక కారణంగా చెప్పారు.

ఆర్థిక పరిస్థితిని రేఖిక అనకూలమని, అతి క్లిష్టమైనదని. పరిస్థితి మెరుగవుతున్నదని తాను ఎందుకు అంటున్నానని పిక్కనాడలు తినను ప్రశ్నించారని. తాను చెప్పినపుడు అది మెరుగు అవుతూనే వున్నదని, అంచే మెరుగు కాలేదని అర్థం కాదని శ్రీ దేశాయ్ వివరించారు.

"అరాజకమైన నూతనలు కానవస్తున్నవని. పరిస్థితులు మెరుగుకాలేవని చెప్పగలిగే దశలో వున్నామని. గడ్డుకాలం దాటిపోయి దని మాత్రం నేను చెప్పుతున్నాను" అయిన అన్నారు.

చతుర్థ ప్రణాళికను రూపొందించడం దాదాపు పూర్తి అయినదని. అందులోటులో వున్న వనరులను అంతనా చేయడంలో గల కిష్ట వరిస్థితుల దృష్ట్యా, వనరుల పరిస్థితి స్పష్టంగా తేలి, అర్థవంతమైన ప్రణాళికను సిద్ధం చేయగలిగేవరకు రెండు మూడు సంవత్సరాలపాటు ప్రభుత్వం వార్షిక ప్రణాళికలను చేపట్టినదని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వ విధానాలవల్లనే ఆర్థిక కిష్ట పరిస్థితి ఏర్పడిందని ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను తిరస్కరిస్తూ, శ్రీ దేశాయ్. అనేక విషయాలైన అనేక కారణాల కారణంగా గడ్డు పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

అహారరంగంలో కొరత ప్రభుత్వం అసమర్థతవల్ల గాని, లేక ప్రభుత్వం యుద్ధాలను ప్రారంభించినందువల్లగాని ఏర్పడిందని వాదించడం సకారణం కాదని ఆయన అన్నారు.

గత రెండేళ్ళలో 44.4 శాతం మేరకు ధరలు పెరిగాయని, అహారధాన్యాల ధరలు 41 శాతం పెరిగాయని. ఈ పెరుగుదల గత దశాబ్దంలో కంటె అధికంగా వున్నదని ఆయన చెప్పారు.

అహార ధాన్యాల దిగుమతి, తగు విధంగా అహార పదార్థాల ఎంపికలో విషయంలో ప్రభుత్వం అధిక వ్యయ ప్రయాసలకు గురికావలసి వచ్చిందని ఆయన అన్నారు.

అయితే, 1943లో సంభవించిన క్షామం కంటె కూడా గత సంవత్సరం దుర్భిక్షం ఇన్నింత తీవ్రమైనదని. అయినప్పటికి. ఆకలి చావులు సంభవించకుండా చేయగలిగామని ఆయన చెప్పారు.

గత రెండేళ్ళ అనుభవం మనం ముందుకు పోవడంలో శిక్షణగలదని, త్వరలో అహార రంగంలో స్వయంసమృద్ధిని సాధించగలమని ఆయన ఆశాభావం వెల్లడించారు.

ఎరువుల విషయంలో 1964-65 లో 450 వేల టన్నుల ఎరువులను మాత్రం వినియోగించగా, 1966-67 నాటికి ఎరువుల వాడకం పది లక్షల టన్నులకు పైగా పెరిగిందని ఆయన చెప్పారు.

### జాతీయ ఆదాయం పెరుగుదల

గత రెండేళ్ళలో జాతీయ ఆదాయం నూటికి రెండున్నరకు తక్కువగా పెరిగిందని. వాస్తవానికి అది ఇంకా తక్కువేనని ఆయన అన్నారు.

తలసరి ఆదాయం 7.7 శాతం తగ్గిందని, తద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని. దీనివల్ల ఫ్యాక్టరీ ఉత్పత్తులు దెబ్బతిన్నవని. వరుసగా దుర్భిక్ష పరిస్థితుల వల్ల వ్యవసాయోత్పత్తి పడిపోయిందని శ్రీ దేశాయ్ చెప్పారు.

1966లో రూపాయి విలువ తగ్గింపు జరిగినప్పటి నుంచి ఎగుమతులు పెరగడానికి మార్గం తగిపోయినవని, దిగుమతుల వ్యయం కూడా పెరిగిపోయిందని ఆయన పేర్కొన్నారు.

లోటులను కనుగొని, తగిన వివారణ మార్గాలను అమలుజరిపితే ప్రభుత్వ ఆజమాయిషీ రంగాల ఫ్యాక్టరీల ఉత్పత్తి మెరుగు కాగలదని ప్రభుత్వ రంగాన్ని సమర్థిస్తూ శ్రీ దేశాయ్ వివరించారు.

చర్చను ముగిస్తూ శ్రీ దేశాయ్ ప్రభుత్వం, పార్టీ దశసూత్ర ఆర్థిక కార్యక్రమాన్ని నిష్ఠతో అమలుపరచడం సమర్థనను విరాకరించారు.

వాణిజ్య బ్యాంకులపై సాంఘిక యాజమాన్యం చర్యల విషయమై గల చిక్కులను జాగ్రత్తగా పరిశీలించడం జరిగిందని అయన అన్నారు.

జనరల్ ఇన్సూరెన్సుకు సంబంధించి సంఘటనకు, దానిని జాతీయంచేయడంవల్ల ఎటి అదనపు లాభం లేకుండానే ప్రభుత్వం బాధ్యతలను ఎక్కువ మొత్తమే చేయగలదని అయన అన్నారు.

కొద్ది సంవత్సరాలలోనే 50 కోట్ల మంది ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచాలని తేలిక కాదని. వ్యక్తిగత ఆదాయంపై

(మిగతా 10 వ పేజీలో)



మంగళవారంనాడు విషయ నిర్ణయసభ వేదికపై జగ్‌జీవన్‌రామ్, చవన్, ఇందిరా గాంధి, రామసుభగ్‌సింగ్

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ

## ఏడుస్థానాలకు తొమ్మిదిమంది పోటీ

### శ్రీ వి. బి. రాజు, రామచంద్రారెడ్డి, నరసింగరావులతో సహా పోటీ నుంచి 13 మంది ఉపసంహరణ

### తమకు ప్రధాని, కామరాజ్‌ల మద్దతు కలదని శ్రీ కె. డి. మాలవీయ, ఎస్. ఎన్. మిశ్రాల ప్రకటన

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో ఎన్నికద్వారా భర్తీకావలసిన ఏడు స్థానాలకు నామినేషన్‌లు దాఖలుచేసిన 22మందిలో 13 మంది ఉపసంహరించుకొనడంతో ఇంకా రంగంలో తొమ్మిదిమంది అభ్యర్థులు మిగిలారు.

పోటీచేస్తున్న తొమ్మిదిమంది అభ్యర్థులు: శ్రీ వి. బి. గుప్తా, డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ వి. పి. నాయక్, హితేంద్ర దేశాయ్, శ్రీ సాదిక్ అలీ, ఎస్. ఎన్. మిశ్రా, కె. డి. మాలవీయ.

వారిలో మొదటి ఏడుగురు అధికార అభ్యర్థులు కాగా ఎస్. ఎన్. మిశ్రా కె. డి. మాలవీయాలు తమ నామినేషన్లు ఉపసంహరణకు అంగీకరించక పోవడంతో పోటీ అనివార్యమైనది.

పార్టీలో "రాజకీయ జమీందార్"తనంపై తీరుగుబాటు చేయాలన్నసంకల్పంతో తాను ఈ నిర్ణయం గైకొన్నట్లు శ్రీ మాలవీయ స్పష్టంచేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, మురార్జీ దేశాయిలకు ఈ స్థానాల పోటీ విషయమై విరసన తెలియజేసిన తర్వాత, కనీసం కొన్ని స్థానాలు పోటీకి విడిచిపెట్టడానికి వీలుగా తొలగించుకొనవలసిందిగా కామరాజ్‌ను శ్రీ మిశ్రా కోరారు. అయితే, శ్రీ కామరాజ్ ఈ విషయమై తన అసహనాయతను వెలిబుచ్చారు.

ఈ జాబితాకు తనకు సంబంధంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### ఆఖరి క్షణంలో శ్రీ వి.బి. రాజు ఉపసంహరణ

శ్రీ వి. బి. రాజు తన అభ్యర్థిత్వాన్ని గురించి అధికారికంగా ప్రకటించిన తర్వాత ఉపసంహరించుకొన్నారు. ఆఖరి క్షణంలోనైనా ఉపసంహరించుకొనవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని శ్రీ రాజు తన నామినేషన్‌ను ఉపసంహరించుకొన్నారు.

శ్రీ రెడ్డి ఆదేశంమేరనే తాను ఉపసంహరించుకున్నానని. ఇంతకు తప్ప తనకు వేరే అభిప్రాయంలేదని శ్రీ రాజు యు. ఎస్. ఐ. విలేకరితో చెప్పారు

ఆంధ్ర పత్రికలలో చీలిక ఇష్టం లేనందువలనే ఉపసంహరించుకొనవలసిందిగా శ్రీ రాజును ముఖ్యమంత్రి ఒప్పించారు. శ్రీ రాజుపై శ్రీ సంజీవయ్య అసంతృప్తులు కూడా పత్రికి తీసికొని వచ్చినట్టు తెలుస్తున్నది. శ్రీ రాజు గెలిచినపక్షంలో శ్రీ సంజీవయ్యను వర్కింగ్ కమిటీలో నామినేట్ చేసుకోనడానికి అవకాశం వుండదని. అందువల్ల శ్రీ రాజు ఉపసంహరించుకొనాలని వారు కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్కింగ్ కమిటీలోకి తీసుకొనాలని శ్రీ విజలింగప్ప భావించినందువల్ల శ్రీ సంజీవయ్యకు అవకాశం కల్పించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మూడు స్థానాలు ఇవ్వవలసి వుంటుంది.

నామినేషన్‌ను ఉపసంహరించుకొనేటట్టు శ్రీ రాజును ఒప్పించడంద్వారా ముఖ్యమంత్రి శ్రీ కామరాజు కూడా కోరినట్టు తెలుస్తున్నది.

ఉపసంహరించుకొన్న మరికొంతమంది అభ్యర్థులు తమను వర్కింగ్ కమిటీకి నామినేట్ చేయగలమని శ్రీ విజలింగప్ప నుంచి హామీని పొందడానికి యత్నించారు కాని అట్టి వాగ్దానం చేయడానికి ఆయన నిరాకరించారు.

ఆంధ్రకు పోటీ ప్రాంతీ విషయంలో శ్రీ మాలవీయ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను, శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి మూడవ పారి పోటీచేస్తున్న శ్రీ మాలవీయ పత్రికల వారితో మాట్లాడుతూ గెలుపు ఓటమిలను గురించి తాను ఎట్టించుకోనట్లోనని అన్నారు. కొంతమంది నాయకులు కలసి దూషించిన ఈ జాబితాను అసలు లక్ష్యంలేదు ఏదీలేదని శ్రీ మాలవీయ విమర్శించారు.

తమకు ప్రధాని, కామరాజ్‌ల ఆశీర్వాదం కలదని శ్రీ మిశ్రా, శ్రీ మాలవీయలు అన్నారు.

శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్న తరాత శ్రీ మాలవీయా పత్రికలవారితో మాట్లాడుతూ, తన అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా శ్రీ కామరాజ్ వాగ్దానంచేసినట్టు చెప్పారు.

శ్రీ మిశ్రా, శ్రీ మాలవీయాలు గెలిచే వారిలో ఒకరు గెలవడానికి అవకాశం వున్నా శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ కామరాజ్‌లు వారిని బలపరుస్తున్న వేళంలో అవకాశాలు లేనప్పటికీ, వారు చెప్పుకొంటు

(మిగతా 3 వ పేజీలో)

### ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుల తెలుగు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9.

ప్రధాని ఇందిర, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు మరొక పారి తెలుగులో మాట్లాడి సభికులను ఆనందపరచారు. వీ రిద్దరు మహిళా కాంగ్రెసులో మాట్లాడారు.

శ్రీ నిజలింగప్ప: "తల్లిగారూ నాకి తెలుగు తెలియదు. మాట్లాడాలంటే చాలా కష్టం. సిగ్గుపడ్తాను. నాకు బాలా సిగ్గు. ఇంగ్లీషులో మాట్లాడుతాను."

ప్రధాని: "సోదరీ, తల్లులవంటి సంతోషం కలిగింది. మీరు అందరు కలిసి పనులు చేయవలెను."

## ఘోష్ మంత్రివర్గంలో చేరికకు కాంగ్రెసు పార్టీకి అనుమతి

### కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9—

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెసు పార్టి చేరికకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు అనుమతి నిచ్చింది.

పార్లమెంటరీ బోర్డు గంటన్నర సమావేశమై ఈ మేరకు నిర్ణయం గైకొన్నది. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించారు.

డాక్టర్ ఘోష్ ప్రభుత్వంలో కాంగ్రెసు మంత్రి వర్గంలో ఎప్పుడు చేరాలన్న విషయాన్ని రాష్ట్ర కాంగ్రెసు అధికుల నిర్ణయానికి వదిలి పెట్టారు.

పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అధ్యక్షత వహించిన అధ్యక్షులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పి.సి. సుందర్, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ బి. బానర్జీ, గుప్తా, ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

సమావేశానంతరం కాంగ్రెసు పార్టి కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికలవారితో మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్ పరిస్థితి గురించి అధ్యక్షులు పూర్తి సమాచారం లభించినదని, జనవరి ఎనిమిదవ తేదీన జరిగిన పార్లమెంటరీ బోర్డుకు వివరించారని అన్నారు.

మొత్తం పరిస్థితిని పరిశీలించిన తర్వాత పార్లమెంటరీ బోర్డుపై నిర్ణయం గైకొన్నట్టు ఆయన చెప్పారు.

గత డిసెంబర్‌లో అసెంబ్లీ స్పీకర్ విరవడికంగా రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభం త్వరలో పరిష్కారం కాగలదని అనుకొంటున్నారు.

### అతుల్య ఘోష్ హర్షం

డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరికకు పార్లమెంటరీ బోర్డు అనుమతించినందుకు శ్రీ అతుల్యఘోష్ హర్షం వెలిబుచ్చారు.

కొయంబత్తూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి నివారణకు జనవరి ఎనిమిదవ తేదీన శంకర్ డ్యాం బిందెడు.

### లంబాడీ వనిత సాహసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— నేడు మహిళా కాంగ్రెసు సభలో అహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయి ప్రసంగిస్తుండగా, ప్రతినిధుల కళ్ళన్నీ ఒక్కసారి ఆమెపై నుంచి మరొక మహిళపైకి మళ్ళాయి. ఆ అగంతకురాలు ఒక లంబాడి వనిత. ఆమె ధీరగా, దెబ్బలు లేకుండా వేదిక మెట్లన్ని ఎక్కి ప్రధాని ఇందిర కూర్చున్న వైపు వెళ్ళి ఆమెకు ఒక స్వాగతపత్రం సమర్పించి, ఆమె పాదాలను స్పృశించింది.

వెంటనే టెలివిజన్ కెమెరాలు, సినిమా కెమెరాలు పని చేయసాగాయి. ఆ లంబాడి నుందరి ప్రధాని ప్రక్కనే కూర్చుని, కెమెరాలకు పోజు లిస్తూ సాగింది. ఈ దృశ్యం చూస్తున్న ప్రేక్షకులు అందరు ఒక్కసారి నివ్వెరపోయారు. సమావేశం ముగిసేవరకు ఆ లంబాడి వనిత తమ ప్రధాని తన ప్రక్కనే కూర్చొనుకున్నారు.




## లోకంతీరు

"ఇవ్వాళ లేవగానే ఏ నాయకుడి మొహం చూశానో, ఇందిరా గాంధి పక్కన ఫొటో దిగుదామని ఎగబడితే, ఫొటోలో పడకపోగా, నా పర్సు ఎవడో కొట్టేశాడు"

## పోవియెట్ ప్రభుత్వంపైకుట్రకేసు

### మాస్కోలో ముగ్గురు రచయితల విచారణ

మాస్కో, జనవరి 9— సోవియెట్ ప్రభుత్వాన్ని పడిగొట్టడానికి కుట్ర పన్నినారనే ఆరోపణపై మాస్కోనగర కోర్టులో ముగ్గురి విచారిస్తున్నారు. ఈ ముగ్గురు అలెగ్జాండర్ గిన్‌జర్, వెనాలషోవా అలెగ్జాండ్రోవస్కీ, వీరు పాప్యులరీ లేఖర్ అలయెన్స్ అనే పేరుతో వివసించే రచయితల సంస్థతో సంబంధం కల్గివారని వీరిపై ఆరోపణ జరిపి ది ఈ ముగ్గురు రచయితలు.

1968 జనవరి 10 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ దశమి
దశమి : మా॥ 2.10 భరణి : సా॥ 4.15
వర్జ్యం: తె॥ 5.32 నుంచి

1968 జనవరి 11 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ ఏకాదశి
ఏకాదశి : మా॥ 4.20 కృత్తిక : సా॥ 6.50
వర్జ్యం: ఉ॥ 7.18 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## కాంగ్రెసు, మేధావులు

ఒకప్పుడు కాంగ్రెసు సంస్థ మేధావులకు ఆట పట. దాని నాయకత్వం మేధావుల చేతిలో వుండేది.

ఈ నాడు అన్ని రాష్ట్రాలలోను వెతికితే పట్టుమని పదిమందైనా మేధావులు కాంగ్రెసు నాయకత్వంలో కనిపిస్తారో లేదో?

హైదరాబాదులో కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ శ్రీ పి. సుబ్రహ్మణ్యం కాంగ్రెసులోనికి మేధావులను విశేషంగా ఆకర్షించాలన్నారు. నిజమే. కాంగ్రెసుకు ఈనాడు మునుపటికన్న మిన్నగా మేధావుల నాయకత్వం అవసరమే. దేశాన్ని, సంస్థను ఒకటి కాదు, అసంఖ్యాకంగా సమస్యలు, ఎదుర్కొంటున్నాయి. వీటిని విశేషంగా పరిశీలన చేయడానికి, పరిష్కార మార్గాలను చూపడానికి, తమ బహుముఖ, బహువిషయక పరిజ్ఞానంతో సంస్థను పునరుజ్జీవితం చేయడానికి మేధావులైన నాయకులు కావాలి.

అయితే ఇట్టివారిని కాంగ్రెసు సంస్థలోనికి ఎలా ఆకర్షించడం? సంస్థ ఆకర్షవంతంగా వుంటేనే కదా, మేధావులు ఆకర్షింపబడేది?

కాంగ్రెసు గాంధీజీ నాయకత్వం క్రిందికి రాకముందు దిగ్గంతులైన మహా మేధావులుండేవారు. దాదాభాయ్ నౌరోజీ, దత్లు. సి. బెనర్జీ, రమేశ్‌చంద్ర దత్, సర్ ఫెరోజ్‌షా మెహతా, గోఖలే, తిలక్ మొదలైన పేర్లు కాంగ్రెసు ప్రథమ ఘట్టం చరిత్రలో చిరస్మరణీయాలైన పేర్లు. 19వ శతాబ్దం తుది సంవత్సరాలలో దాదాపు శూన్యం నుంచి కాంగ్రెసును సృష్టించిందే వారు. ఇరవై యవ శతాబ్దపు తొలి సంవత్సరాలలో కాంగ్రెసును తీర్చిదిద్దిందే వారు.

వారిని ఆ తరువాత వచ్చిన కాంగ్రెసు నాయకులు మితవాదులని ఈసడించవచ్చు. కాని, ఆ తొలితరం కాంగ్రెసు నాయకుల దేశభక్తిని కాదనడానికి వీలులేదు. వారి దృక్పథం వేరై వుండవచ్చు. కాని, వారి సేవానిరతిని, త్యాగగరిమను తక్కువ చేయడానికి వీలు లేదు. ఇక మేధాపటిమలో వారితో ఆ తరువాతి నాయకత్వానికి పోలికే లేదు.

గాంధీజీ నాయకత్వం వహించిన తరువాత కాంగ్రెసులో మేధావులకు స్థానం తక్కువైపోయింది. గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధనకు అనుసరించిన మార్గాలలోను, ఆయన నడిపిన శాసనోల్లంఘన, సత్యాగ్రహం ఉద్యమాల స్వభావంలోనే ఈ విభేదం వున్నది.

గాంధీజీకి ముందు కాంగ్రెసు నాయకత్వం ఇంచుమించుగా టౌన్ హాల్స్‌లో కేంద్రీకృతమై వుండేది. నిజానికి, ఆ రోజులలో మొట్టమొదటగా టౌన్ హాల్స్‌ను పెక్కిటిని నిర్మించిందే మేధావులు. సురేంద్రనాథ్ బెనర్జీ కలకత్తాలో టౌన్‌హాల్ నిర్మించారు. తిన్నా బొంబాయిలో నిర్మించారు వీరేశలింగంగారు స్వయంగా చేతి డబ్బు పెట్టుకుని రాజమండ్రిలో టౌన్ హాల్ నిర్మించారు. అవి ఆనాటి నాయకత్వ స్వభావానికి చిహ్నాలు.

గాంధీజీ కాంగ్రెసు నాయకత్వాన్ని పురమందిరాల నుంచి పురవీధులలోనికి తీసుకు వెళ్లారు. అంతకు పూర్వపు నాయకత్వం ఒక విధంగా జ్ఞాన యోగాన్ని, కర్మ యోగాన్ని సమ్మేళనంచేసి ఉపాసించినట్టు చెప్పవచ్చు. జ్ఞాన యోగం పాలు ఒకపిసరు ఎక్కువ. గాంధీజీ తరంలో నాయకులు భక్తియోగాన్ని, కర్మ యోగాన్ని కలిపి ఉపాసించారు. అయితే భక్తి యోగ మిదే పెద్దపీట. మేధావులైన వారుకూడా గాంధీజీపట్ల గాఢ విశ్వాసంతో, భక్తితో స్వతంత్రాలోచనకు స్వస్తిచెప్పి మహాత్ముని మార్గాన్ని మారుపలకకుండా అనుసరించడం జరిగింది. ఆ రోజులలో గాంధీజీ కాంగ్రెసు వాదులనుంచి కోరినది మేధాసంపత్తిని కాదు— క్రియాపరత్వాన్ని, త్యాగగరిమను, కష్టసహిష్ణుతను మాత్రమే. స్వతంత్రాలోచనా శక్తిని కాదు — "సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ"అని భగవద్గీతలో చెప్పినటు — ఎటి సందేహాలకు, స్వార్థాలకు తావు లేని దేశభక్తితో స్వాతంత్ర్యోద్యమానికి తమ్ముతాము అంకితం చేసుకోవడమే.

గాంధీజీ నాయకత్వం మంచి చెడలను మేమిక్కడ పరామర్శించబోవడం లేదు. ఆయన నాయకత్వం క్రింద మేధాశక్తి కంటె త్యాగశక్తికి, సచ్ఛీలానికి ప్రాముఖ్యం లభించిందని మాత్రమే మేము చెప్పగోరుతున్నది. దీనితో కాంగ్రెసు సంస్థ స్వభావంలోనే పెద్ద మార్పు వచ్చిందని మాత్రమే మా తాత్పర్యం.

గాంధీజీ మహాతరశక్తి అంతర్హితం కాగానే కాంగ్రెసు స్వభావం మరొక పెద్ద మార్పుకు లోనైంది. కాంగ్రెసు నాయకత్వంలో మేధా ప్రాబల్యం ఏనాడో పోగా, సచ్ఛీల ప్రాముఖ్యం సయితం మటుమాయమైంది. మేధావులకు, సచ్ఛీలురకు కూడా కాంగ్రెసు దూరమైంది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని పదవిని వహించిన కొంతకాలంవరకు తిరిగి మేధావులను సంస్థలోనికి ఆకర్షించాలని ప్రయత్నాలు చేశారు. దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన డానికి కొందరు మేధావులు ప్రభుత్వంలోనికి రావడం జరిగింది కూడా. కాని, వారు ఎక్కువకాలం నిలవలేకపోయారు అంబేద్కర్, జాన్‌మత్తయ్, షణ్ముగంచెట్టి, దేశముఖ్, ఇటీవలి కాలంలో దాగ్లావంటి వారెందరో ప్రభుత్వ పీఠాలకొక నమస్కారం చేసి తప్పుకున్నారు.

కాంగ్రెసు తొలిదశలో మేధావులది ప్రాబల్యం కాగా, మలిదశలో క్రియాశీలురైన వారిది ప్రాబల్యం. ప్రస్తుతం వారి ప్రాబల్యం లేదు. వీరి ప్రాబల్యం లేదు. పదిమందిని కూడగట్టుకున్నవాడిది ప్రాబల్యం: పదవీ వ్యామోహపరులది. స్వార్థమే పరమార మైనవారిది పలుకుబడి. ప్రస్తుతఘట్టం కాంగ్రెసు తుదిదశ కాకుండా వుండాలంటే, తిరిగి మేధావులను, సచ్ఛీలురైన వారిని సంస్థ ఆకర్షించగలగాలి.

ప్రెసిడెంట్ కెనడీ స్వయంగా మేధావి కావడమే కాదు; పదవిలోనికి రాగానే, పెక్కుమంది మేధావులను మంత్రిత్వ శాఖాధిపతులుగా, సలహాదార్లుగా తనచుటూ చేర్చుకున్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధానిగావున్న చర్చిల్ తన సైంటిఫిక్ అడ్వయిజరుగా, ఆతర్వాత క్యాబినెట్ మంత్రిగా ప్రొఫెసర్ లిండ్‌మాన్ (లార్డ్ చెర్వెల్) ను తీసుకొనడం అతని అద్భుత మేధాపాటవానికి ముగ్ధుడైనందువల్లనే.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చి రెండు దశాబ్దాలు దాటింది. ఈ ఇరువదేళ్లలో ఏ ఒక్క సమస్యను మనం సంతృప్తికరంగా పరిష్కరించుకోలేక పోగా, అనేక నూత్న సమస్యలను తెచ్చి పెటుకున్నాము. ఇప్పుడు గాంధీజీ కాలం నాటి "దేశభక్తి యోగులు" మాత్రమే మనకు చాలరు. అంతకు పూర్వపు "జ్ఞాన యోగుల" వంటివారు అధిక సంఖ్యలో కావాలి. అటివారు సంస్థలోనికి— శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పినట్టు— ప్రవేశించడానికి అనువైన పరిస్థితులను కాంగ్రెసు సృష్టించుకోవాలి. మంది, మార్బలం తప్ప మరేమీ లేని నాయకుల చేతిలో కాంగ్రెసు వున్నంతవరకు బహుశా మేధావులు సంస్థలోనికి రారు. ఇప్పుడైనా కాంగ్రెసులో బొత్తిగా మేధావులు లేరని కాదు. కాని, పార్లమెంటులో ముఖ్యమైన సమస్యలేవైనా వచ్చినప్పుడు అట్టి వారికి ప్రసంగించడానికి కూడా వ్యవధి లభించదు. దీన్నిబట్టే మేధావులకు కాంగ్రెసులోగల గౌరవ మర్యాదలను అర్థంచేసుకోవచ్చు. అట్టి గౌరవ మర్యాద లివ్వడం కాంగ్రెసు నేర్చుకొనంతవరకు శ్రీ సుబ్రహ్మణ్యంవంటి వారెంతగా వాపోయినా మేధావులు దానికి దూరంగానే వుంటారు.

# కాంగ్రెసు రథ సారథులైన ఆంధ్ర ప్రముఖులు - 2

కాంగ్రెసు అధ్యక్ష పదవిని అలంకరించిన ఆంధ్ర ప్రముఖులను గురించి నిన్న వివరించడం జరిగింది. నిన్నటి వ్యాసంలోనే పేర్కొన్నట్టు కాంగ్రెసు కార్యదర్శి పదవిని నిర్వహించిన నలుగురిలో "ఆంధ్ర భీష్మ" శ్రీ న్యాపతి సుబ్బారావుంతులు నిజంగా ఆంధ్ర భీష్మాగ్రేసరుడు. ఆయన కాంగ్రెసు కార్యదర్శి పదవిని నిర్వహించిన మొట్టమొదటి ఆంధ్రుడు కూడా. శ్రీ సుబ్బారావుంతులు రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాది. సంఘ సంస్కర్త. 1914 డిసెంబరులో మద్రాసులో జరిగిన కాంగ్రెసు మహాసభకు శ్రీ భూపేంద్రనాథ్ బాసు అధ్యక్షులు. ఆ మహాసభ తర్వాత ఆయన కాంగ్రెసు కార్యదర్శిగా శ్రీ న్యాపతి వారిని నియమించారు. 1917 అభయవరకు శ్రీ సుబ్బారావు ఆ పదవిలో వున్నారు.

ప్రసిద్ధ ఇంగ్లీషు దినపత్రిక "హిందూ" స్థాపకులలో శ్రీ సుబ్బారావు ఒకరు. తమిషా రచయిత. ఆ పత్రిక స్థాపనయినప్పటికి ఆయన వయస్సు 28 సంవత్సరాలే. శ్రీ సుబ్బారావు ప్రసిద్ధ పార్లమెంటేరియన్ కూడా. ఆ రోజులలో ఆంధ్రదేశ మంటే శ్రీ సుబ్బారావుగారే. ఆయనను ఆ రోజులలో మితవాదిగానే పరిగణించేవారు. బ్రిటిషు ప్రభుత్వం ఏ పాటి అక్రమం చేసిందని భావించినా, దాన్ని ఆయన తీవ్రంగా ఖండించేవారు. శ్రీ సుబ్బారావు ఆంధ్రోద్యమంలో కూడా ప్రముఖ పాత్ర వహించారు.

ఏమ్మెట "ఆంధ్రపత్ర" శ్రీ దుగిరాల గోపాలకృష్ణయ్య 1923 లో కాంగ్రెసు కార్యదర్శి అయ్యారు. ఆయన అధ్యక్షత్వంలో ఎ. ఐ. సి. సి. కార్యాలయం విజయవాడలో వేవుండేది. శ్రీ గోపాలకృష్ణయ్య అధ్యక్షుడైన చీరాల పేరాల ఉద్యమం యావద్భారత దేశాన్ని ఆకర్షించింది. గోపాలకృష్ణయ్య నాయకత్వాన గుంటూరు జిల్లాలో బ్రిటిషు ప్రభుత్వమే స్తంభించిపోయింది. గుంటూరు జిల్లా గవర్నరీ ప్రభుత్వంవారు, గోపాలకృష్ణయ్య ప్రభుత్వమే రాజ్యం చేస్తున్నదని పి. ఆర్. దాసు వ్రాశారంటారు.

1921 లో విజయవాడలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశాలు జయప్రదం కావడానికి గోపాలకృష్ణయ్యగారు స్థాపించిన "రామదండు" చాలా వరకు కారణం. శ్రీ గోపాలకృష్ణయ్య గొప్పవక్త, కవి. ఆయన ప్రాణిత వంగ్యరాజకీయ పద్యాలు యావదాంధ్రదేశంలోను ప్రఖ్యాతమైనవి. గాంధీజీ కంటే ముందే అస్పృశ్యతా నివారణోద్యమాన్ని ఆయన చేపట్టారు. తుంగభద్రపట్టను ఆయన ఆంగీకరించలేదు. నాటి రాజకీయాలలో ఆయన తీవ్రవాది. శ్రీ గోపాలకృష్ణయ్య 1888 జూన్‌లో జన్మించారు. 1928 జూన్‌లో అస్తమించారు. 40 సంవత్సరాలైనా నిండకుండానే ఆయనకు మూడేళ్ళు

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు

నిండాయి. ఆయన పూర్ణాయుష్కులయితే ఎంతటి ఉన్నత పదవులను అధిష్ఠించి వుండేవారో? దేశ రాజకీయ రంగంలో మరెంతటి ప్రముఖస్థానం వహించి వుండేవారో?

### శ్రీ కళా వెంకట్రావు

శ్రీ గోపాలకృష్ణయ్య తర్వాత 1949 వరకు ఆంధ్ర లెవ్వరు కాంగ్రెసు కార్యదర్శి పదవిని నిర్వహించలేదు. ఆ యేడాది డాక్టర్ పట్టాభి, కాంగ్రెసు అధ్యక్షుడై తే, శ్రీ కళా వెంకట్రావు కాంగ్రెసు కార్యదర్శి అయ్యారు. ఆంధ్ర రాజకీయరంగంలో ఈయన అపరచాణక్యుడు. 1940 నుంచి 1959 లో మృతిచెందేవరకు ఈ రెండు దశాబ్దాలలోను ఆంధ్ర రాజకీయరంగంపై ఆయన ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వుంది. శ్రీ కళా వెంకట్రావు దాదాపుగా ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి. పదుగురైనా శాసనసభ్యుడుగాను, పరిపాలనా దక్షుడుగాను పేరుపొందారు. 1942 ప్రసంగంలో కూడా ఆయనది ప్రముఖపాత్రే. ప్రకాశం మద్రాసు రాష్ట్రంలో శ్రీ రామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలో రెవిన్యూ మంత్రిగా జమీందారీ రద్దు కార్యక్రమంలో ఆయన కీలకమైన పాత్ర నిర్వహించారు. రాజకీయ బాధితులకు భూదాన కార్యక్రమాన్ని కూడా ఆయనే ప్రారంభించారు.

తూర్పు గోదావరి జిల్లాకు శ్రీ కళావారు 1949 నుంచి 1955 సెప్టెంబర్ వరకు కాంగ్రెసు కార్యదర్శి 16.5లో ఆంధ్రలో గోపాలరెడ్డి మంత్రి వర్గంలోను, తరాత ఆంధ్రప్రదేశ్‌లో సంజీవరెడ్డి మంత్రివర్గంలోను ఆయన పనిచేశారు. రాజకీయంపు ఎత్తుగడలు చేయడంలో అప్పటికీ, ఇప్పటికీ ఆంధ్ర రాజకీయరంగంలో ఆయనకు మరెవ్వరు సాటిలేరు.

### అల్లూరి

కేవలం ప్రాథమిక విద్య, హిందీ పరిచయాలతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, స్వశక్తితో, స్వయంకృషితో రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి, అధ్యక్షి పదవులతోపాటు అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి పదవినికూడా నిర్వహించిన అవకాశం శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుది.

ఇటీవల ఆంధ్ర రాజకీయ రంగంపై అల్లూరి ప్రభావం తక్కువ దేమీ కాదు. ఆయన 1958 లో కాంగ్రెసు కార్యదర్శి అయి, శ్రీ దేవర్, శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసు అధ్యక్షులుగా వుండగా, వారి వద్ద 1959 సంవత్సరాంతం వరకు కార్యదర్శి పదవిని నిర్వహించారు.

శ్రీ రాజు తెలుగు, హిందీ భాషలలో మంచి వక్త. రాజ్యసభలో ఒకసారి కమ్యూనిస్టులను గురించి హిందీ భాషలో ఆయన చేసిన ఉపన్యాసం హిందీ ప్రాంతం వారికి కూడా ఆశ్చర్య పరిచింది. శ్రీ అల్లూరి పార్టీ నిర్వహణదక్షుడు కూడా. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించి, పెద్దసాధు జేయిలుకు వెళ్ళారు కూడా. ఆంధ్రదేశంలో శ్రీ పట్టాభి అన్నపూర్ణయ్య తర్వాత ఎక్కువ జైలు జీవితం గడుపుతున్నది శ్రీ అల్లూరిదే.

శ్రీ సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ నిర్మాణాందోళన చివరిదశలో ప్రముఖపాత్ర నిర్వహించారు. రాజకీయంగా ఆయన తీవ్రవాది. ఒకప్పుడు ఆయన కమ్యూనిస్టు. 1960 జనవరి నుంచి 1962 ఫిబ్రవరి వరకు ఆయన సంజీవయ్య మంత్రి వర్గంలో ఆయన ఎక్సైజ్ పర్మిట్ మంత్రి.

శ్రీ అల్లూరి 1914 జనవరిలో జన్మించి 1963 సెప్టెంబరు మూడవ తేదీన మృతిచెందారు.

భవిష్యత్తులో ఆంధ్ర నాయకులు కాంగ్రెసు చరిత్రలో ప్రముఖపాత్ర నిర్వర్తింపగలరని ఆశించుదాము.

—తుర్లపాటి కుటుంబరావు

# కాంగ్రెసులో అధికమైన బోగస్ సభ్యత్వాలు

## విషయనిర్ణయ సభలో ఆంధ్ర సభ్యులు

## కొండయ్య, సుబ్బయ్యల నిశితవిమర్శ

### దేశంలో ప్రస్తుత పరిస్థితికి నాయకుల అసమర్థత, అవకాశవాదులు ముఖ్యకారణమని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 9—

దేశంలో రాజకీయ పరిస్థితిని సమీక్షించే తీర్మానానికి తాము ప్రతిపాదించిన సవరణలపై పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వెంకట సుబ్బయ్య మాజీ శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్యలు నేడు ప్రసంగిస్తూ, కాంగ్రెసు సంస్థ నానాటికి నిర్జీవమైపోతున్నదని నిశితంగా విమర్శించారు.

దేశంలో రాజకీయ అస్థిరత, ఆర్థిక సంక్షోభం ఏర్పడి, శాంతి భద్రతలు క్షీణించి, గందరగోళం చెలరేగడానికి నాయకుల అసమర్థత, అవకాశ విధానాలు ముఖ్య కారణమని విషయ నిర్ణాయక సభలో వీరిద్దరూ నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసు సంస్థ ఇప్పటికైనా స్పష్టమైన విధానాలు రూపొందించుకొనకపోతే ప్రజాస్వామ్యం మనకటి ప్రశ్నతో పాటే పోగలదని వారు హెచ్చరించారు.

పదవులకోసం ప్రాకులాడే అవకాశవాదులకు అగ్రనాయకులే ఆశ్రయం ఇస్తున్నారని, ఈ పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లగలదని శ్రీ సుబ్బయ్య పేర్కొనగా, కాంగ్రెసు నేడు బోగస్ సభ్యులతో "కాగితపు పులి"గా మారిపోయిందని నిర్దిష్టమైన సిద్ధాంతాలే లేకుండా పోయాయని శ్రీ కొండయ్య అన్నారు.

విభిన్న భాషలకు సంగమమే కాకుండా విభిన్న సంస్కృతులను మేళవించుకొన్న ఈ భాగ్యనగరంలో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెసు సభలు అత్యంత చరిత్రాత్మకమైన ప్రాధాన్యతను కలిగి వున్నాయని, ఈ సభలలో ఏమి నిర్ణయాలు జరిగినప్పటికీ అవి ప్రపంచ మంతా ఆసక్తితో చూస్తున్నదని శ్రీ సుబ్బయ్య అన్నారు.

రాజకీయ పరిస్థితిపై తీర్మానం పోల్కర్ల తప్పు అల్పవిమర్శకు వినియోగపడేటంగా కనిపించనందుకు అయన విచారం వ్యక్తం చేశారు.

దేశ రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తూ, మన ధ్యేయాలు స్పష్టంగా ప్రజలముందుంచడ్డాక మన లక్ష్యాలను సాధించేస చేసుకొనవద్దా? అని శ్రీ సుబ్బయ్య ఉద్వేగంతో ప్రశ్నించారు.

"గత జనవరి ఎన్నికల తరువాత దేశంలో ఏమాత్రం రాజకీయ సుస్థిరత లేకుండా పోయింది. దీనికి కారణం ఒక పార్టీ టిక్కెట్టు తీసుకొని మనసా, వాచా ఆ పార్టీ ఎద్దులకు, సూత్రాలకు, కార్యక్రమానికి కట్టుబడి వుంటామని ప్రజలకు వాగ్దానంచేసి ఎన్నికైన అసంతరం ఎదవుల కొసం పార్టీలు మారుస్తున్నారు. అవకాశవాదం అధికమయింది. పదవి కొంతకి ఎక్కువైనది. ఈ పరిస్థితివల్ల గందరగోళం ఏర్పడడం ప్రభుత్వాలు కూలిపోవడం కాంతి భద్రతలు సన్నగిల్లడం, ఆర్థిక పరిస్థితులు తారుమారుకావడం జరుగుతున్నది" అని శ్రీ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

"పార్టీల మార్పిడి విషయం తీర్మానంలో ప్రస్తావన లేక పోవడం దుర దృష్టకరం. కాంగ్రెసు ఒక రోజున ఒక మహా ఉద్యమమని నేడు అనేక వర్గాల గల ప్రధాన రాజకీయ పార్టీగా స్థిరత్వం సంపాదించుకున్నదనే విషయం విస్మరించరాదు. అందువల్ల రాజ్యాంగ విషయాలు, రాజకీయ పేత్రలతో కూడిన ఒకసంకూర్పు, ఈ పార్టీలో మార్పులు సంభవించి, వాటిని విరోధించడానికి గైకొనవలసిన చర్యల గురించి చర్చించి తగిన మార్పులను చేయడానికి నియమించాలని నేను కోరాను, అని శ్రీ సుబ్బయ్య ప్రకటించారు.

ప్రభుత్వం, కాంగ్రెసు నాయకులే అసమర్థులు అని కఠినంగా విమర్శించినవారిలో శ్రీ జి. సి. కొండయ్య ముఖ్యులని చెప్పవచ్చు.

"హరియానా మంచి కలకత్తావరకు పరిహద్దు రాష్ట్రాలన్నింటిలో కాంగ్రెసేతర ప్రభుత్వాలున్నవి. ఈ ప్రభుత్వాలలో వున్న కొన్ని పార్టీలకు విదేశీ శక్తులు ముఖ్యంగా చైనాతో సంబంధాలు వుండడమే కాకుండా అభిమానంకూడా వున్నది."

అయినప్పుడు రాజకీయ తీర్మానంలో ఈ అంతరంగిక పరిస్థితులు, విదేశ సంబంధాల జోడింపు ప్రస్తావన వుండవలసింది, అది ఏమీ లేదు" అని శ్రీ కొండయ్య విమర్శించారు.

శ్రీ కొండయ్య ఇంకా ఇలా అన్నారు. "కాంగ్రెసు సంస్థకు నేడు మనిషులులైన కార్యకర్తలు లేరు.

ఆశయాలు, ఆదర్శాలు ప్రజలకు నచ్చజెప్పే యంత్రాంగం లేదు. ఉదాహరణకు భాషా సమస్య కాదు, వివాదగ్రస్తమైన ఏవిషయాన్ని తీసుకొన్నా కాంగ్రెసు నిర్ణయాల గురించి, వాటి మంచి, చెడుల గురించి ప్రజలకు ఎవరైనా చెబుతున్నారా? ఈ విషయంలో అగ్రనాయకులు కాని, అధిష్ఠాన వర్గం కాని, కనీసం అదేశాలైనా జారీ చేస్తున్నదా? "లేదు"

"నాగపూరులో ప్రజాస్వామ్య ప్రభుత్వం వుండగా ప్రజాస్వామ్య ప్రభుత్వ నాయకులతో కేంద్ర ప్రభుత్వ నాయకులు చర్చలు జరుపుతున్నారు. పదవీ కాంక్షతో పార్టీలో చిరస్వార్థపరులను ఆహ్వానిస్తున్నారు కాంగ్రెసు కేవలం కాగితపు సంస్థగా మారి నిర్జీవమై పోగస్ సభ్యుల పార్టీగా తయారైపోవలదని" శ్రీ కొండయ్య అన్నారు.

అదే పరిస్థితి కొనసాగితే, నిజమైతే దేశసేవకు అంకితమయ్యే లక్షణాలను అభివృద్ధి చేసుకొనకపోతే కాంగ్రెసు ముందు రాబోయే సవాళ్ళను ఎదుర్కొనలేక పోవడమేకాకుండా పూర్తిగా తుడిచిపెట్టుకు పోగలదని శ్రీ కొండయ్య హెచ్చరించారు.

## యు. పి. లో మధ్యంతర ఎన్నికల సమస్య

### రాజకీయ పార్టీల రౌండ్ టేబిల్ సమావేశానికి మాజీ మంత్రి పి. ఎన్. సింగ్ సూచన

వారణాసి, జనవరి 9— రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలను జరుపడానికి గల అవకాశాలను పరిశీలించడానికి కాంగ్రెసుతో సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కూడిన రౌండ్ టేబిల్ సమావేశం జరపాలనిఉత్తర ప్రదేశ్ మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ ప్రభు నారాయణసింగ్ నిన్న ఇక్కడ సూచించారు.

మధ్యంతర ఎన్నికలకు తనకు ఎట్టి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ చేసిన ప్రకటన పరిణామితో కూడుకొని ఉన్నదయిన పక్షంలో అటువంటి రౌండ్ టేబిల్ సమావేశాన్ని జరపడానికి ముఖ్యమంత్రి ఆలస్యం చేయకూడదని ఆయన అన్నారు.

అటువంటి ప్రతిపాదనను పరిశీలించడానికి కాంగ్రెసుకు ఎట్టి అభ్యంతరం ఉండబోదని శ్రీ పి.ఎన్. సింగ్ అన్నారు. రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరిపాలనే ప్రతిపాదన చేయబడితే కాంగ్రెసు అభ్యంతరం చెప్పదని ఇటీవల తాను శ్రీ బనారసీదాసును కలుసుకున్నప్పుడు ఆయన తనకు హామీ ఇచ్చినట్టు శ్రీ ప్రభు నారాయణ్‌సింగ్ అన్నారు.

భూమి శిస్తు రెమిషన్ బిలును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి సంకోచించుతున్నారని ఎన్. ఎన్. పి. నాయకులు అన్నారు. తమ పార్టీ కార్యక్రమాన్ని ఆధారం చేసుకొని రూపొందించబడినవిధానాన్నిబలపరుస్తుందని అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి లక్షించిన విధానాన్ని బలపరచదని శ్రీ ప్రభు నారాయణ్‌సింగ్ అన్నారు. ఏమైనప్పటికి కాంగ్రెసుతో కలిసి తమ పార్టీ ఎప్పుడూ ఓటు చేయదని ఆయన అన్నారు.

## బస్సు ప్రమాదంలో 43 మంది మృతి

వియోర్, జనవరి 9— దక్షిణ కొరియాలోని బుసాన్ పట్టణ సమీపంలో ఒక వీధిపై నుంచి ప్రయాణీకుల బస్సు పడిపోవడం వల్ల 43 మంది ప్రయాణీకులు మరణించారు. ఇంకొక 30 మంది గాయపడినారు. పది మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

## నేపాల్‌లో భారత కొత్త రాయబారి

### శ్రీ రాజ్ బహదూర్‌చే అధికార నియామక పత్రాల సమర్పణ

ఖట్మండూ, జనవరి 9 — నేపాల్‌లో భారత నూతన రాయబారి శ్రీ రాజ్ బహదూర్ మహేంద్రరాజు నిన్న మధ్యాహ్నం తమ అధికార నియామక పత్రాలను అందచేశారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ, భారత నేపాల్ దేశాల సంబంధాలను అభివృద్ధి చేయడానికై తాను కృషిచేయగలనని తెలిపారు.

నేపాల్ భారతదేశాల మధ్య పురాతన కాలం నుంచి సాంస్కృతికంగా మత పరంగా గల సంబంధాలను ప్రస్తావిస్తూ శ్రీ రాజ్ బహదూర్ రెండు దేశాలు తమ ప్రజల సాంఘిక, ఆర్థికపరిస్థితుల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని ఈ కృషిలో నేపాలతో భాగం పంచుకోవడం భారతదేశం తన పవిత్ర కర్తవ్యంగా తలుస్తున్నదని అన్నారు.

అంతర్జాతీయ సంబంధాలలో ఇండియా నేపాల్ దేశాలు ఏకాభిప్రాయాన్ని కలిగి వుండడాన్ని శ్రీ రాజ్‌బహదూర్ ప్రస్తావించారు. గత ఇరువది సంవత్సరాల నుంచి భారతదేశం ప్రజాస్వామ్యానికై చేస్తున్న కృషిని ఆయన వివరించారు.

## ఇండో-టర్కిష్ సంబంధాలు

### రాష్ట్రపతితో టర్కీ విదేశాంగ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ జనవరి 9— టర్కీ విదేశాంగ మంత్రి ఇషాన్ సాబ్రి కాగ్లయాంగిల్ నిన్న రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్‌ను కలిసారు. ఇరు దేశాలు టర్కిష్ సంబంధాలను గురించి, అంతర్జాతీయ సమస్యలను గురించి రాష్ట్రపతితో టర్కీ విదేశాంగ మంత్రి చర్చించారు. ఉభయుల మధ్య చర్చలు 45 నిమిషాలపాటు జరిగాయి.

టర్కీ-ఇండియాల మధ్య ఇతోధిక సహకారానికి తమ ఇండియా పర్యటన దోహదం చేయగలదన్న అభిప్రాయాన్ని రాష్ట్రపతికి టర్కీ విదేశాంగ మంత్రి వివరించినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌తో టర్కీ స్నేహ సంబంధాలు ఏ పద్ధతిగాను ఇండియాకు ప్రమాదకరం కాబోవని టర్కీ విదేశాంగమంత్రి పునరుద్ఘాటించారు.

## డాక్టర్ ఎ. సి. జోషి

వారణాసి, జనవరి 9— భారతీయ జాతీయ కాంగ్రెసు అసోసియేషన్‌కు 1969-70 సంవత్సరకాలానికి అధ్యక్షులుగా బనారసు హిందూ యూనివర్శిటి వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎ. సి. జోషి ఎన్నికయ్యారు.

మొన్నటితో ఇక్కడ ముగిసిన సైన్స్ కాంగ్రెసు సభల అధ్యక్షులు డాక్టర్ త్యాగరాజన్ ఈ విషయాన్ని ప్రకటించారు.

జనవరి ఆదివారాల సమితి సభ్యులు అరవై మూడు మంది ఓటర్లు పైగా విచ్చేసి, ఓటు వేసి, తిరువేంద్రం వార్త.

## క్షాత్రప శిలాశాసనం

అహమ్మదాబాద్, జనవరి 9. 1900 సంవత్సరాలనాటి క్షాత్రప శిలాశాసనాన్ని ఆర్కియాలజీ మ్యూజియం హ్యూరేటర్ శ్రీ డి. శాస్త్రి కనుగొన్నారు. కచ్ జిల్లా భుజ్‌కు ఉత్తరంగా 88 కిలోమీటర్ల దూరంలో ఉన్న అంధా గ్రామంలో ఈ శిలాశాసనం బయటపడింది.

అందరూ ప్రాంతంలో ఒక ప్రాచీన పట్టణం నిలిచిపోనట్టు కూడా కనుగొనబడింది.

రెండు మూసాల (రీతం కచ్ జిల్లా లక్‌పాట్ తాలూకా దౌలత్‌పూర్ గ్రామంలో మరొక క్షాత్రప శిలాశాసనం కనుగొనబడింది.

## భాషా సమస్య

### తమిళనాడు ఎ.ఐ.సి.సి. ప్రతినిధుల భయాందోళనలు

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 9— పార్లమెంటు ఆమోదించిన భాషా తీర్మానంద్వారా ఉత్పన్నమయిన చిక్కులను సత్వరం తొలగించ వలసిన అవసరతను గురించి వివరించడానికి తమిళనాడుకు చెందిన ఎ. ఐ. సి. సి. ప్రతినిధులు ప్రధానిని కలుసుకొనాలని సంకల్పించారు.

అధికార భాషా సవరణ బిల్లు వ్యక్తపరిచిన అభిప్రాయాలను తొలగించవలసిన అవసరతను కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశంలో గుర్తించలేదని తమిళనాడు ప్రతినిధులు బాధపడుతున్నారు. హిందీయేతర రాష్ట్రాలల

# షేక్ అబ్దుల్లా ప్రకటనలపై శ్రీ హనుమంతయ్య విమర్శ

## ఆయనను విదేశాలకు పోనిచ్చే పొరపాటు భారత ప్రభుత్వం చేయబోదనే ఆశాభావం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 9—

కాశ్మీర్‌కు సంబంధించి షేక్ అబ్దుల్లా ఇటీవల చేసిన కొన్ని ప్రకటనలను మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య తీవ్రంగా విమర్శించారు. ఏవేవో పరిష్కరించబడిన విషయాలను తిరగదోడి వాటిపై చర్చలు జరపడంకాని లేక అబ్దుల్లాను తిరిగి విదేశాలకు పంపే పొరపాటును భారత ప్రభుత్వం తిరిగి చేయదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ శ్రీ హనుమంతయ్య పై విమర్శ చేశారు.

ఇది వరలో షేక్ అబ్దుల్లా విదేశాలకు వెళ్ళినప్పుడు ఆయన ఆ అవకాశాన్ని పాకిస్తానకు అనుకూలంగా ఉన్న ఇరాన్ టర్కీ, సౌదీ అరేబియా దేశాల రాయబారులను కలుసుకొని సంప్రతింపులు జరపడానికి ఉపయోగించు కున్నాడని శ్రీ హనుమంతయ్య అన్నారు.

మళ్ళీ ఆయన్ని విదేశాలకు పంపితే ముస్లిం దేశాలలో ఇండియా వ్యతిరేక ప్రచారం జరపడానికి ఆయనకు ప్రభుత్వమే అవకాశం ఇచ్చినట్టు కాగలదని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లా పడేశాలకు పంపకపోగాని, పరిష్కరించబడిన సమస్యల గురించి ఆయనతో చర్చించడంగాని ప్రభుత్వం చేయబోదని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు అశాభావం వెలిబుచ్చారు.

షేక్ అబ్దుల్లా అనందదాయకంగా ప్రశాంతంగా స్వదేశానికి తిరిగి వస్తుండడం ఒక్కటే ఆయనకు ఇప్పుడు మిగిలిందని పార్లమెంటు సభ్యుల మధ్య శ్రీ హనుమంతయ్య ప్రకటించారు.

షేక్ అబ్దుల్లా ఇటీవల చేసిన కొన్ని ప్రకటనలు తమను ఆందోళన కలిగించినట్టు శ్రీ హనుమంతయ్య చెప్పారు తాను భారత పౌరుడ్నే అని చెప్పడానికి కూడా షేక్ సుముఖతను చూపాడని ఆయన అన్నారు. తరువాత ఆయన "శాశ్వతంగా భారత పౌరుడ్ని" అని చెప్పారని ఆయన అన్నారు. తనకేగాక, కాశ్మీరు ప్రజలందరకు ఇటువంటి పొరపాట్లన్ని ఆయన కోరుకున్నారని శ్రీ హనుమంతయ్య అన్నారు.

దేశ ప్రయోజనాలకు ఇది విరుద్ధమైన విషయంకాక మరేమవుతుందని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్ ఏకగ్రీవంగా ఎప్పుడూ ఇండియాలో లీనం కాలేదని ఇటీవలే షేక్ పదే పదే చెప్పారని ఆయన అన్నారు. తరువాత కొన్ని దేశాలవేపుకు ప్రోద్బలంతో ఆయన "స్వతంత్ర కాశ్మీర్ వైపుకని చేబట్టారని శ్రీ హనుమంతయ్య అన్నారు. ఇట్టి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని తప్పనిసరి తీసుకుంటుందని ఆయన అన్నారు.

కాశ్మీరునుంచి రాజ్యాంగ నిర్మాణ సభకు (కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ) ఎన్నికైన ప్రతినిధులు 1953 నే కాశ్మీరును ఇండియాలో లీనం చేయడానికి ఆమోదం తెల్పితే షేక్ ఈ విధంగా మాట్లాడం విచిత్రంగా ఉందని ఆయన అన్నారు. అటు తరువాత రెండు జనరల్ ఎన్నికలు జరిగాయని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇండియాపై మూడు పొట్టి దురాక్రమణ జరిపించిందని ప్రతిపక్షాలు దేశ రక్షణకు వేలాదిమంది తమ ప్రాణాలను అర్పించారని ఆయన అన్నారు భారత సైన్యం ప్రజలు పాకిస్తానను ఎక్కువ ఉండాలో అక్కడే ఉంటారని ఆయన అన్నారు. కాని ఇప్పటివరకు పరిష్కరించబడిన అన్ని సమస్యలను తిరగదోడాలని షేక్ అబ్దుల్లా భావించుకున్నారని శ్రీ హనుమంతయ్య అన్నారు.

షేక్ అబ్దుల్లాను పడుదలచేయడంగాని, ఆయనకు స్వేచ్ఛను ఇవ్వడానికిగాని తనకు అత్యంతరం లేదని కాని దాని ప్రమాద స్థాయిని చేరకూడదని ఆయన అన్నారు. కాశ్మీర్ ప్రధానికి సంబంధించి ప్రభుత్వ వైఖరిలో ఎట్టి మార్పు లేదని ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించడంతో శ్రీ హనుమంతయ్య హర్షం వెలిబుచ్చారు.

తరువాత పత్రికా ప్రతినిధులపై పురిగి కార్యక్రమం కోసం తమ ప్రాణాలను ఒడ్డిన వారి కంటే దేశంలో ప్రముఖ వ్యక్తులు షేక్ అబ్దుల్లాకు ఎక్కువ ఎవరం ఇవ్వడం విచిత్రంగా వుందని శ్రీ హనుమంతయ్య అన్నారు.

ఆయనకు ఉన్నత స్థానం ఇవ్వడం గురించి దామాషా ఎకారం జరుగుతున్నదని ఆయన ప్రశ్నించారు. ఇంత ఎవరం ఇంకెవరికి లభించలేదని ఆయన అన్నారు. "వార్తా విభాగపు సిద్ధాంతం దేశ ప్రయోజనాలకు భంగకరంగా పరిణమించ కూడదని ఆయన అన్నారు.

ప్రధానిగాని కడిక మంత్రులు గాని ఆయనకు ఇంటర్వ్యూలు ఇవ్వడం కూడా పొరపాటని ఆయన అన్నారు. ఇదంతా షేక్ ఒక్కడే కాశ్మీరుకు ప్రాతినిధ్యం వహిస్తాడు ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్, ప్రధాని ఇందిరా గాంధీతో ఆయనకు సమానమైన ప్రజల తీర్పు ఇవ్వబడుతున్నదనే భావన కలిగించడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

### షేక్ అబ్దుల్లా ఎవరు?

షేక్ అబ్దుల్లా ఎవరు? ఆయనకు జమూలోగాని, లద్దాఖ్‌లోగాని ఏ మాత్రం ఉనికిపట్టు కశ్మీరు లోయలో అయిన ఉనికి పట్టు ఉన్నదా? ఎవరు ఓడిపోయినా చెప్పడం తప్పదు. కొంతమంది ప్రతినిధులు శ్రీ సుబ్రహ్మణ్యం. శ్రీ సుబ్రహ్మణ్యం అభిప్రాయం ప్రకారం షేక్ అబ్దుల్లా ఇండియా. శ్రీ సాదిక్ అలీలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్టు కనబడుతున్నది.

వర్కింగ్ కమిటీ ఎన్నికకు అధికారం జారీకాలను తయారుచేసే ఎద్దతిని శ్రీ ఎన్. ఎస్. మిశ్రా, శ్రీమతి కారదాముర్తీ, శ్రీ ఎస్. పి. జైసింగ్‌వహా కొంతమంది విమర్శించినట్టు తెలుస్తున్నది.

అయితే, ఇది కొత్త విషయమేమికాదు. వర్కింగ్ కమిటీకి పోటీ చేయువారు ప్రతి సారి ఈ విధంగా విమర్శిస్తున్నదే. 1964లో భువనేశ్వర్‌లో జరిగిన మహాసభకు ఏడు స్థానాలకు అభ్యర్థులను నీలి యిచ్చి నాయకులు సంయుక్తంగా ప్రతిపాదించారు. 1966 ఎ. ఐ. సి. సి.లో కూడా అటువంటి జాబితానే రూపొందించారు.

సిద్ధాంతరీత్యా అట్టి జాబితాను ఆమోదించినప్పటికీ కూడా, వర్కింగ్ కమిటీలో మంత్రులు అధిక సంఖ్యలో వున్నారని వాదించారు. 1964 నుంచి వర్కింగ్ కమిటీకి ఎన్నికౌతున్న శ్రీ సుబ్రహ్మణ్యం పాటు. పి.యిలో నాయకులు రూపొందించిన జాబితాలో శ్రీ వి. సి. నాయక్, శ్రీ హితేంద్ర దేశాయ్‌లను కూడా చేర్చారు.

డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ ఎన్నికైన పక్షంలో 21 మంది సభ్యులుగల కార్యవర్గంలో మంత్రుల సంఖ్య దాదాపు సగం వుండవచ్చు.

### తొలి వార్తలు

నామినేషన్లు దాఖలు చేసినవారు: శ్రీ స. ని. గుప్త, శ్రీ నాథ్ లాల్, శ్రీ వి. సి. శుక్లా, శ్రీ కమలాపతిత్రిపాఠి, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ వి. సి. నాయక్, శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ పి. వి. రాజు, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, అర్. ఎస్. పాండే, ఎ. సుబ్రహ్మణ్యం, వి. వి. వేణీ, ఎం. వి. కృష్ణప్ప, ఎన్. రామచంద్రారెడ్డి, గొంబ్‌సింగ్, దర్బారాసింగ్, డాక్టర్ వై. ఎస్. పార్మార్, ఎన్. ఎన్. మిశ్రా, జి. ఎస్. ఢిల్లాన్, కె. డి. మాలవీయ, జె. పి. సరసింగరావు, కె. వి. త్రిపాఠి.

నేటి సాయంత్రం అరు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు వున్నది.

అయితే ముందుగా ఊహించిన దానికి భిన్నంగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నామినేషన్ దాఖలు చేయలేదు

నేడు విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానంపై చర్చ జరిగినప్పటికి ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నికపైనే కేంద్రీకరించారు.

### శ్రీ వి.బి. రాజుకు ప్రధాన కార్యదర్శి పదవి?

శ్రీ వి.బి. రాజు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి కాగలరని నేడు తెలియవచ్చింది. అందు చేతనే ఆయన నేడు నామినేషన్ దాఖలు చేసినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పటి వరకు రాష్ట్రంలో అధికార వర్గంతోకలసి వున్న కేంద్ర గమలు, ఉక్కుశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వైఖరిలో మార్పు వచ్చింది. ఆయన ఏయోధ్యవర్గాన్ని సమర్థిస్తున్నారని తెలుస్తున్నది. డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి వున్న విభేదాలు తొలగిపోయినవని. శ్రీ చెన్నారెడ్డి శ్రీ వి. బి. రాజును సమర్థించక పోవచ్చునని. శ్రీ రామచంద్రారెడ్డిని సమర్థించవచ్చునని తెలుస్తున్నది.

కాంగ్రెసు అగ్రనాయకులు సమర్థించే వారి పేర్లతో పైపుచేసిన జాబితాను నేడు ప్రతినిధులకు పంచిపెట్టారు. అధికారపక్షం సమర్థించే వారిలో నాయకులను హితేంద్ర దేశాయ్, వి.సి. నాయక్, మోహన్‌లాల్ సుఖాడియా, సి. సుబ్రహ్మణ్యం, సి.వి. గుప్త, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ సాదిక్ అలీ పేర్లు వున్నాయి.

నేడు నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో హెచ్చుమంది ఉపసంహరించుకొనగలరని కాంగ్రెసువర్గాలవారు అంటున్నారు.

అయితే శ్రీ కె. డి. మాలవీయ తన నామినేషన్ ఉపసంహరించుకొనడానికి యిష్టపడడంలేదని తెలుస్తున్నది.

కాంగ్రెసు అగ్రనాయకులు వర్కింగ్ కమిటి సభ్యుల ఎన్నిక విషయంలో అమోదయోగ్యమైన జాబితాను రూపొందించడం వల్ల కొందరు ప్రతినిధులు తీవ్రంగా సమర్థించారు.

అగ్రనాయకులు నిర్ణయించిన అభ్యర్థులకు ఓటు చేయాలని ఆదేశించడం వల్ల వారు తీవ్ర ప్రతిఘటనం వ్యక్తపరచారు.

స్వేచ్ఛగా ఎన్నికలు జరగకుండా కాంగ్రెసు నాయకులు వ్యవహరిస్తున్నారని శ్రీమతి కారదా ముఖర్జీ, శ్రీ ఎ.సి. జైన్ విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానంపై జరిగిన చర్చలో విమర్శించారు.

ఇతరులకు ప్రజాస్వామ్య విలువలను ఏకరువు పెడుతూ కాంగ్రెసు స్వేచ్ఛగా ఎన్నికలు జరిగడానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నదని వారు ప్రశ్నించారు.

శ్రీ వై.బి. చవన్, శ్రీ కామరాజ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ వి. వి. గుప్త, కృష్ణ పరితంగా అధికార వర్గం జారీకారూపొందించడం జరిగిందని తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ ఆమోదం పొందిన అనంతరం అధికార వర్గం జారీకారీలో అభ్యర్థులు నేడు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

కొత్త వర్కింగ్ కమిటీలోను, పార్లమెంటరీబోర్డులోను శ్రీ కామరాజ్‌కు స్థానం వుండవచ్చు.

కాంగ్రెసు నూతన కార్యవర్గంలో ఎన్నిక ద్వారా శక్తి చేయవలసిన ఏడు స్థానాలకు అభ్యర్థులనునిర్ణయించడంలో కాంగ్రెసుఅగ్రనాయకులమధ్య ఏకాభిప్రాయం కుదిరింది.

ఎదవీ విరమణ చేస్తూ ప్రసంగిస్తున్న శ్రీ కామరాజ్

# చిక్కు పరిస్థితిని ఎదుర్కొన్న శ్రీ ఎ.పి. జైన్

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— ఉద్రేకంతో, పెద్దగా కేకలేస్తూ శ్రీ ఎ. పి. జైన్ నిన్న కాంగ్రెసు మహాసభ జరిగే పెండాల్‌లోకి ప్రవేశించాడు. తనకు ఇట్టి అనుమతి ఇంతకు పూర్వం ఎప్పుడు జరగలేదని ఆయన అన్నాడు.

సరైన పాసు లేదనే కారణంతో తన లాడ్జింగ్‌నుంచి సభా వేదికవరకు అనేక అవరోధాలను ఎదుర్కొనవలసి వచ్చిందని శ్రీ జైన్ అన్నాడు.

అనేక పర్యాయాలు తనను విలువదల చేశారని, ఏనీసం ఆహ్వాన పంపుం కార్యాలయంవద్దకు వెళ్ళడానికి కూడా పోలీసులు అనుమతించలేదని శ్రీ జైన్ అన్నారు. చివరికి రాష్ట్రపతి తులో ఒకరు శ్రీ జైన్ వద్దకు వెళ్ళి ఆయనను తీసుకొచ్చారు.

# భూకంపానికి లోనైన వారికి సానుభూతి

## ఇతోధిక సహాయానికి కాంగ్రెసుకమిటీ విజ్ఞప్తి

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— పశ్చిమ ప్రాంతంలో భూకంపాలు, ఒరిస్సా మొదలగు చోట్ల వరదలు, తుపానులు వంటి ప్రకృతి సిద్ధమైన విపత్కాలాలకు గురి అయిన వారికి విషయ నిర్ణయ సంఘం నిన్న తన హృదయ పూర్వక సానుభూతిని వ్యక్తం చేసింది.

అధ్యక్షుడు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని చర్చ లేకుండానే ఆమోదించారు. ఈ విపత్కాలాలకు లోనైన ప్రాంతాల వారికి తొందరగా సహాయం అందించి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానాన్ని ఇంతకుముందు పారదర్శక సంఘం ఆమోదించింది.

# పర్కింగ్ కమిటీకి తొమ్మిదిమంది పోటీ

(1 వ పేజీ తరువాయి)

వున్నది. అయితే అధికార జాబితాలో ఎవరు ఓడిపోయినా చెప్పడం తప్పదు. కొంతమంది ప్రతినిధులు శ్రీ సుబ్రహ్మణ్యం. శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ సాదిక్ అలీలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్టు కనబడుతున్నది.

వర్కింగ్ కమిటీ ఎన్నికకు అధికార జాబితాలను తయారుచేసే ఎద్దతిని శ్రీ ఎన్. ఎస్. మిశ్రా, శ్రీమతి కారదాముర్తీ, శ్రీ ఎస్. పి. జైసింగ్‌వహా కొంతమంది విమర్శించినట్టు తెలుస్తున్నది.

అయితే, ఇది కొత్త విషయమేమికాదు. వర్కింగ్ కమిటీకి పోటీ చేయువారు ప్రతి సారి ఈ విధంగా విమర్శిస్తున్నదే. 1964లో భువనేశ్వర్‌లో జరిగిన మహాసభకు ఏడు స్థానాలకు అభ్యర్థులను నీలి యిచ్చి నాయకులు సంయుక్తంగా ప్రతిపాదించారు. 1966 ఎ. ఐ. సి. సి.లో కూడా అటువంటి జాబితానే రూపొందించారు.

సిద్ధాంతరీత్యా అట్టి జాబితాను ఆమోదించినప్పటికి కూడా, వర్కింగ్ కమిటీలో మంత్రులు అధిక సంఖ్యలో వున్నారని వాదించారు. 1964 నుంచి వర్కింగ్ కమిటీకి ఎన్నికౌతున్న శ్రీ సుబ్రహ్మణ్యం పాటు. పి.యిలో నాయకులు రూపొందించిన జాబితాలో శ్రీ వి. సి. నాయక్, శ్రీ హితేంద్ర దేశాయ్‌లను కూడా చేర్చారు.

డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ ఎన్నికైన పక్షంలో 21 మంది సభ్యులుగల కార్యవర్గంలో మంత్రుల సంఖ్య దాదాపు సగం వుండవచ్చు.

### తొలి వార్తలు

నామినేషన్‌లు దాఖలు చేసినవారు: శ్రీ స. ని. గుప్త, శ్రీ నాథ్ లాల్, శ్రీ వి. సి. శుక్లా, శ్రీ కమలాపతిత్రిపాఠి, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ వి. సి. నాయక్, శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ పి. వి. రాజు, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, అర్. ఎస్. పాండే, ఎ. సుబ్రహ్మణ్యం, వి. వి. వేణీ, ఎం. వి. కృష్ణప్ప, ఎన్. రామచంద్రారెడ్డి, గొంబ్‌సింగ్, దర్బారాసింగ్, డాక్టర్ వై. ఎస్. పార్మార్, ఎన్. ఎన్. మిశ్రా, జి. ఎస్. ఢిల్లాన్, కె. డి. మాలవీయ, జె. పి. సరసింగరావు, కె. వి. త్రిపాఠి.

నేటి సాయంత్రం అరు గంటల వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు వున్నది.

అయితే ముందుగా ఊహించిన దానికి భిన్నంగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నామినేషన్ దాఖలు చేయలేదు

నేడు విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానంపై చర్చ జరిగినప్పటికి ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నికపైనే కేంద్రీకరించారు.

### శ్రీ వి.బి. రాజుకు ప్రధాన కార్యదర్శి పదవి?

శ్రీ వి.బి. రాజు ఎ.ఐ.సి.సి. ప్రధాని

# ఆర్థిక ప్రకటన ఆమోదం

(1వ పేజీ తరువాయి)

నెలకు రెండు వేల రూపాయల మేరకు గరిష్ట పరిమితి విధించడం అసాధ్యమని అన్నారు.

ధనిక, పేద వర్గాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని. దనికులపై ఎక్కువ పన్నులు విధించి, పేదలపై పన్నుల భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు.

గృహాన్ని నిర్మించేకంటే దాన్ని కూలద్రోయడం సులభమని ఉప ప్రధాని పరిపాలనను సమర్థించే వారికి చెప్పారు.

శ్రీ దేశాయ్ సమాధానం చెప్పిన తర్వాత విషయ నిర్ణయ సంఘాన్ని రద్దు చేసినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

దేశం తుదిరగతిని అభివృద్ధి చేందే విధంగా ఆర్థిక కార్యక్రమాలను రూపొందించాలని శ్రీ సహాయ్ (యు. పి.) కోరారు.

ఆర్థికపరిస్థితి పరిశీలనను కేవలం ప్రకటనద్వారా సరిపుచ్చడంవల్ల శ్రీ కె. సి. మాలవీయ ("యు. పి.) విచారం వెలిబుచ్చారు.

సమాజం సమర్థంగా, చిత్తశుద్ధితో పని చేయాలంటే పరిధానా వ్యవస్థలో మార్పు అవసరమని ఆయన సూచించారు.

ప్రజలు శ్రీమతిగతి నిర్ణయాలు కోరుతున్నారని శ్రీమతి తారా కేశ్వరి సిన్హా (బీహార్) అన్నారు, ప్రజల కోర్కెలను నెరవేర్చినప్పుడే సంస్థ ఎటట్టం కాగలదని శ్రీమతి సిన్హా పేర్కొన్నారు.

వ్యవసాయానికి సంబంధించిన విషయాలపై నిర్ణయాలు గైకొనే ఉద్యోగులకు ఇజ్జత్, ఔదారం మధ్య తేడా తెలియనప్పుడు వ్యవసాయదారులకు న్యాయం ఎలా చేకూరుతుందని శ్రీమతి సిన్హా ప్రశ్నించారు.

ప్రభుత్వరంగం వాలంతో మార్పు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఐ. సి. ఎస్. ఐ. ఎ. ఎస్ ఉద్యోగులకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, ఈ పరిస్థితి మారాలని శ్రీమతి సిన్హా సూచించారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థలు సమర్థంగా పనిచేయాలంటే వాటిని నుశిక్షితులైన వారికి అప్పగించాలని ఆమె ఉద్ఘాటించారు.

పరిశ్రమ బ్యాంకులు కేవలం పరిశ్రమల అధీనంలో వున్న సంస్థలలోనే పెట్టుబడులు పెట్టడానికి అనుమతించరాదని ఆమె చెప్పారు.

వ్యవసాయ రంగం మెరుగు పడవిదే దేశం పురోగమించజాలదని శ్రీ లత్తత్ శ్రీ ముసెల్వరీదేవ్‌లు హెచ్చరించారు.

కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కావడాన్ని అరికట్టకపోతే ప్రజలు కాంగ్రెసును బలపరచలేరని శ్రీ కపూర్ (పంజాబ్) హెచ్చరించారు.

పార్టీ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్న భావం ప్రజలలో నాటుకు పోయినదని ఆయన అన్నారు.

### పట్టణాలలో ఆస్తులపై పరిమితి

పట్టణాలలోని ప్రజల ఆదాయాలపై, ఆస్తులపై పరిమితి విధించాలని శ్రీ మోహన్ ధారియా విజ్ఞప్తి చేశారు. ఎవరూ నెలకు రెండు వేల రూపాయలకు మించి ఆర్జించకుండా చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

పట్టణాల ఆస్తులపై పరిమితిని విధిస్తూ తగు చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

బ్యాంకులపై ప్రభుత్వం అజమాయిషీకి సంబంధించిన లక్ష్యంపై ఆయన అసంతృప్తి వెలిబుచ్చుతూ అయితే ఈ మేరకు చర్యలుతీసుకొనగలమన్న హామీని అమలు జరిపినందుకు శ్రీ మొరార్జీని శ్రీ ధారియా అభినందించారు.

మరింత త్వరగా కృషిచేయని పక్షంలో 50 కోట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంకాబోవని ఆయన హెచ్చరించారు.

దేశ జనాభాలో సగభాగం రోజువారి ఆదాయం రోజుకు 50 పైసలకు తక్కువగా వున్నవని. పది కొట్ల మంది రోజువారి ఆదాయం 30 పైసలకు తక్కువగా వున్నదని శ్రీ ధారియా చెప్పారు.

ఆస్తులకు సంబంధించిన శాసనాలను మార్చకుండా పోవలిదాన్ని కాంగ్రెసు ఎందుకు ఆమోదించినదని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్షాలు దేశానికి నాయకత్వం వహించేస్థితి రాలేదని ఆయన అన్నారు.

# నేడే బహిరంగ సమావేశం

## పెద్ద సంఖ్యలో హాజరు కావలసిందిగా ప్రజలకు కాకాని, ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9— బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రారంభం కానున్న కాంగ్రెసు సర్వసభ్య సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరుకావలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు జంట నగరాలలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభకు హాజరు కాగోరువారందరకు తగినంత స్థలం కలదని, ప్యాసులు లేకుండా కూడా ప్రజలు హాజరుకావచ్చునని వారు వివరించారు.

మహాసభకు హాజరైన నాయకులకు ఘన స్వాగతం మిచ్చినందుకు వారు నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయమైన సోపలిసు పార్టీగా కాంగ్రెసు పునర్నిర్మాణం

## ఎస్.ఎన్. మిశ్రా సూచన

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— కాంగ్రెసు పార్టీకి కొత్త రూపం కల్పించి దానిని విజయమైన పోషకుడు పార్టీగా తీర్చిదిద్దాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు.

71 వ కాంగ్రెసు మహాసభల వందర్శంలో ప్రచురింపబడిన మానిఫెస్టోలో పేర్కొనిన ఒక ప్రణాళికలో పోషణిస్తు పథంలో అభివృద్ధిని సాధించడానికి మనం ఇంకా తీవ్రంగా పోరాటాన్ని సాగించాలని ఆయన అన్నారు. మొదటి మూడు ఎండవర్ష ప్రణాళికల కాలంలో ఆర్థికశక్తి ప్రైవేటు వ్యక్తుల చేతిలో కేంద్రీకరింపబడిందని ఆయన అన్నారు. అభివృద్ధికి, సమాజ శక్తులకు మధ్యజరిగే పోరాటం సంతృప్తికరంగా ఏమాత్రం సాగలేదని ఆయన అన్నారు. పార్టీ పురోగమిస్తున్న ప్రస్తుత వేగాన్నిబట్టి 1976 నాటికి ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చగలమని చేసిన వాగ్దానం పార్టీ నిలబెట్టుకుంటుందనే విశ్వాసం కలగడంలేదని ఆయన అన్నారు.

జాతీయ లక్ష్యాల పరిపూర్తిలో ఏర్పడిన కొరత కారణంగా కాంగ్రెసు పట్ల ప్రజలలో అసంతృప్తి ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ వైఫల్యాలకు ముఖ్యకారణం పార్టీ వివిధ స్థాయిలలో నాయకత్వం తిరోగమన వైఖరిని అవలంబించడమేనని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీ చరిత్రాత్మకమైన తన పాత్రను విజయవంతంగా నిర్వహించాలంటే విస్తృత ప్రాతిపదికపై దానిని పునర్నిర్మాణం తిరిగి జరిగాలని, రైతులు, కార్మికులు, మేధావులను దానిలోకి ఆకర్షించాలని అయన అన్నారు. అంటే ఇది కాంగ్రెసును పునర్నిర్మించడమని. పునర్నిర్మించబడిన కాంగ్రెసు విజయమైన పోషణిస్తు పార్టీరూపాన్ని ధరించాలని ఆయన అన్నారు.

# కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సభ్యుల ఎన్నిక

## యు.పి. ప్రతినిధుల చర్చలు

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో ఎన్నిక జరగవలసి యున్న ఏడు స్థానాలకు పోటీ జరుగనున్న సందర్భంగా తాము కార్యక్రమాన్ని రూపొందించుకునే విషయంలో ఉత్తర ప్రదేశ్ నుంచి వచ్చిన ఎ.ఐ.సి.సి. దెగేట్లు నిన్న రెండుసార్లు సమావేశమై చర్చలు జరిపారు.

శ్రీ సి. బి. గుప్తా ఎన్నికలలో పోటీ చేయవచ్చు. శ్రీ వి. బి. గుప్తాతో పాటు యు. పి. కి చెందిన మరొక సీనియర్ కాంగ్రెసువాదిని వర్కింగ్ కమిటీకి నామినేట్ చేయాలని వారు సూచించారు.

ఈ సందర్భంగా శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, పేర్లు ప్రస్తావనకు వచ్చాయి.

# శ్రీ సాదిక్ ప్రయాణానికి అంతరాయం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— శ్రీనగర్‌లో వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల, నిన్న, మొన్న విమానాల రాకపోకలు రద్దుకావడం జరిగింది.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ విమానాల రాకపోకల రద్దువలన హైదరాబాద్ కాంగ్రెసు మహాసభలకు హాజరు కాలేకపోయారు. కాంగ్రెసు ముఖ్యమంత్రులలో శ్రీ సాదిక్ మాత్రమే మహాసభకు హాజరు కాలేకపోయారు.

# "కాంత దాసులు"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

లాల్‌బహదూర్, జనవరి 9— మహిళలు తమ భర్తలకు, కుటుంబానికు హితబోధచేసే దారిలో పెట్టకపోతే, పురుషులు బాగుపడరని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీ నిజలింగప్ప నేడు మహిళా కాంగ్రెసు సమావేశంలో అన్నారు.

అఖిలభారత మహిళా కాంగ్రెసు సభలో ఆయన ప్రసంగిస్తూ పురుష ప్రేక్షకులనుద్దేశించి ఇలాఅన్నారు:

"మనం భార్యావిధేయులము. మనం వారి మాట వినకపోతే వారు ప్రధానికి మనపై ఫిర్యాదు చేయవచ్చు."

# ప్రతినిధుల ఛలోక్తులు

లాల్‌బహదూర్ నగర్, జనవరి 9— నేడు జరిగిన విషయ నిర్ణయ సభలో వినవచ్చిన వివిధ ప్రాంతాల ప్రతినిధుల ఛలోక్తులు:

శ్రీ మల్తాన్ సింగ్: హర్యానాలో ఒక గ్రామం జనాభా రెండు వేలు, అయితే అక్కడ కాంగ్రెసు పక్షత్వం అయిదు వేలు.

శ్రీమతి పి. కాదేవి: బాల్లగాల కాంగ్రెసు పక్షత్వం కాంగ్రెసును పవిత్రంగా మార్చింది.

శ్రీ ప్రఫుల్ల గోస్వామి: అధికారం కోసం కాంగ్రెసు వాదులు ఎల్లప్పుడు ఎందుకు అలోచించాలి? ఇతరులు కూడా తమ విశ్వరూపాలను వ్యక్తపరచుకొనడానికి పనికొచ్చేటట్టు కల్పించాలి.

డాక్టర్ కరణ్‌సింగ్: కుడుచు ధరించిన దుస్తులపట్ల, భుజించే ఆహారంపట్ల వేదా జాగేవాటపట్ల హెచ్చు ఆసక్తిని ప్రదర్శించడం అనుచితం. వ్యక్తిత్వాన్ని అవగాహన చేసుకోవాలి.

# అధిక సంఖ్యలో ఎ.ఐ.సి.సి. సభ్యులు హాజరు

లాల్‌బహదూర్ నగర్ (హైదరాబాద్) జనవరి 9— ఎ.ఐ.సి.సి. 690 మంది సభ్యులలో 554 మంది కాంగ్రెసు మహాసభకు హాజరు వున్నారు.

ఇంత మంది సభ్యులు మహాసభకు హాజరవుతుండడానికి గల్ల కారణం కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నుకొన వలసిన ఏడుగురు సభ్యుల విషయమై అధిక ఆసక్తి కల్గి ఉండడం.

ఇంతకు క్రితం కాంగ్రెసు మహాసభలకు ఎ.ఐ.సి.సి. సభ్యులు సగటున 400 కన్నా ఎక్కువ హాజరు కాలేదు.

ఆంధ్ర నుంచి ఎ.ఐ.సి.సి. సభ్యులు మొదటికి నూడుపాలు ఉంటే 51 మంది హాజరయినారు. మైసూర్ నుంచి 35 బొంబాయి నుంచి 10 త్రిపుర నుంచి 7. పాండిచ్చేరి 3, గోవా 1 హాజరయినవి, అస్సాం నుంచి 17, గుజరాత్ 20, పంజాబ్ 18, హిమాచల్ ప్రదేశ్ 6, మహారాష్ట్ర 50, ఉత్తర ప్రదేశ్ 96, పశ్చిమ బెంగాల్

## అప్పు పొందండి

రు. 500 — నుంచి రు. 12 000 — వ్యక్తిగతమీద్దమీద వివాహము, వ్యాపారము, ఇల్లు, కారు, స్కూటరు వగైరాలకు 60 నెలకైన నెలవారీ వాయిదాలలో చెల్లించవలసిన దగును. ఉచిత ప్రాస్పెక్టసును వేడి ఇంగ్లీషులో లేక హిందీలో వ్రాయండి.

*KUBER FINANCE (P) LTD.,*
*(K-4) Seetla, Amritsar.*


బెంగుళూరు, బళ్ళారి, రాయచూరి మరియు గుల్బర్గాలకు పిలుపు.

మీఇష్టులన్నిందికి కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని ఈ క్రింద వ్రాయబడిన తేదీలలో సంప్రతించండి

బెంగుళూరు జనవరి 14, 15 తేదీలు (ఉ॥ 7-30 నుంచి మ॥ 1 00 గం॥ వరకు మరియు సా॥ 4 00 నుంచి రా॥ 7-00 గం॥ వరకు) మ్రదాసు ఉడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంక్ రోడ్డు, ఫోన్ : 74111

బళ్ళారి జనవరి 25 వ తేదీ (ఉ॥ 7 30 నుంచి సా॥ 5 00 గ॥ వరకు) మీనాక్షి లాడ్జి బెంగుళూరు రోడు ఫోన్ 362

రాయచూరి : జనవరి 26వ తేదీ ఉ॥ 7 30 నుంచి సా॥ 5-00 గం॥వరకు) సంతోష్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఫోన్: 247

గుల్బర్గా: జనవరి 27వ తేదీ (ఉ॥ 7 30 నుంచి సా॥ 5-00 గం॥వరకు) మోహనీ లాడ్జి మిల్‌రోడ్డు ఫోన్ : 394

వీరు క్షీణం కూడా అవసరమైతే కొండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు. ఈ కార్యక్రమం గుర్తుంచుకొని వారిగొప్ప వైద్యసలహా పొందండి.

గుండె జబ్బులు • భగందరము • కీళ్ళ నొప్పులు • వరిమల దవుర్బల్యము మూర్ఛ • ఉబ్బసము • జీర్ణకోశ వ్యాధులు • అతి మూత్రము • మూలవ్యాధులు • విపరీత ముఖ్యం • శ్వేతకుష్ఠు • సంజ్ఞావ్యాధులకు ఇతర రకములైన అనేక వివరణలకు

**KALPA PHARMACY,**
NAVRATNA CHOWK
JULLUNDUR CITY
KP-NP 12F

## వర్గీకృత ప్రకటనలు

### ప్రకటన

దీ 6.1.68న తెల్లవారు కొల్లూరు రూటులో సత్యనారాయణ కాస్ట్ అండ్ హోజైరీస్టోర్స్ లూనా రేడియు పుస్తకం సీరియల్ నెంబరు 11/19 నుండి 50 ఖాళీ రశీదులు కలవి పోయినవని కొవున పై సీరియల్ నెంబరు గల రశీదులు చెల్లవనెరవు. కాన తెలియజేయుట మైనది.

యనమూను సుబ్బారావు.
తెనాలి.

### ప్రకటన

"లైఫ్ ఇన్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా"

ఈస్టర్న్ రైల్వేమెన్స్ కో ఆపరేటివు లైఫ్ ఇన్యూరెన్సు సొసైటీ వుత్తరవూరి వారిచే శ్రీ గంటూడి గురువులు కుమారుడు సత్యం ఫైరిమెన్ ఎస్. సి. రైల్వే వారి మండ్రదారికి ఇవ్వబడిన పాలసీ నం. 38103 పోయినదని తెలియజేయడమైనది. ఈ తేదీ నుంచి ఒక నెల రోజులలోగా అభ్యంతరములు తెలుపనిచో దూప్లికేటు పాలసీ ఇవ్వబడును.

సం॥ ఆర్. ఎం. సిన్హా,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు.
దక్షిణ రైల్వే, పూర్

### వేలం నోటీసు

నరసాపురం మ్యూనిసిపాలిటీ

కండెమ్ చేయబడిన మ్యూనిసిపల్ ట్రాక్టరు ఎ. పి. డిబ్ల్యు. 1643 మరియు పాడైపోయిన ట్రయిలరు ది. 24.1.68 మధ్యాహ్నం 3 గం. లకు మ్యూనిసిపల్ ఆఫీసులో స్క్రాపుగారికే బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదల్చు వారు డబ్బు రు 500/- మరియు రు 200/- ట్రయిలరుకు దిగువడుము కట్టి వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములు పాట కాలమందు తెలుపబడునవి.

(సం) ఎస్. బి. సుందరరావు,
సెక్రటరీ.

### ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తువారి యాజమాన్యములో నున్న అన్న సత్రములకు ది 1.2.1968 వ తేదీ లగాయితు 31.3.1968వ తేదీ వరకు అవసరమగు కిరాణా సరుకులు సప్లయిచేయుటకు సీలు పెట్టిన టెండర్లు ప్రకటించుటకు చేయ పడుగాది. 24.1.1968 వ తేదీ నాయంకాలము గం 4.00వ మధ్య తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు కార్యాలయమున వారిచిల్లర అధికారము దొరుకని వారిచగాని తీసుకొనబడును. అనగా గం. 4.30 లకు టెండర్లు తెరవబడును.

వివరములు, టెండరు ఫారములు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి పొందవచ్చును.

సం, కమీ చైర్మన్ అధ్యక్షులు
కాకినాడ. కార్యదర్శి.
ది 6.1.68. తూర్పుగోదావరిజిల్లాపరిషత్తు


## కంబోడియాకు యుద్ధ విస్తరణ ప్రమాదం

### అమెరికా, సైగాన్‌లకు తోడ్పడబోమని సిహనౌక్ ప్రకటన

పారిస్, జనవరి 9— కంబోడియా సరిహద్దులను కాపాడ కాయడంలో అమెరికాకు గాని దక్షిణ వియత్నాం సైన్యానికిగాని తమ సైన్యం తోడ్పడబోదని ప్రిన్స్ సిహనౌక్ ప్రకటించారు.

వియత్నాం యుద్ధం కంబోడియాకు వి సరించకుండా అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌ను పటిష్టం చేయాలన్న తమ అభ్యర్థనను ఉపసంహరించుకో లేదనకూడా అయిన స్పష్టం చేశారు.

మధ్యాహ్నిక వార్తా పత్రిక "అమాంద్రోకు" ఇచ్చిన లేఖలో ప్రిన్స్ సిహనౌక్ పై విధంగా స్పష్టం చేశారు. కెనడా, ఇండియా, పోలెండ్‌లతో కూడుకొని ఉన్న అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌ను ఎటువంటి చేయాలన్న దానికి వలసినంతగా బ్రతికి ఉన్నవి. మోటారు శకటాలను హెలికాప్టర్లను, హోవిరాకెట్లను ఇవ్వాలని, సరిహద్దులకు కీలక ప్రాంతాలలో కమిషన్ గస్తీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అయిన సూచించారు.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌ను బలపరచడంలో అమెరికా అర్థికంగా కాని ఇతర విధాలా కాని తోడ్పడబోమని తాము ఆహ్వానించబడలేదని ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ సహాధ్యక్ష రాజ్యాలయిన బ్రిటన్, సోవియెట్ యూనియన్ కమిషన్‌ను పటిష్టం చేయడానికి అంగీకరించాలని, అయిన కోరారు. సోవియెట్ యూనియన్ పోలెండ్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయని సిహనౌక్ తన లేఖలో సూచించారు.

అమెరికా, దక్షిణ వియత్నాం సైన్యాలతో కలసి కంబోడియా సైన్యాలు సరిహద్దు కావలా కర్యలను నిర్వహించడం జరిపినా సరిహద్దు ఒప్పందాన్ని ఉల్లంఘించడం అవుతుందని ప్రిన్స్ సిహనౌక్ అభిప్రాయ పడ్డారు.

### థీమ్ కాంగ్ పై వియత్నాంగుల దాడి

థీమ్‌కాంగ్, జనవరి 9— సైగాన్ కు దూరంగా 21 మైళ్ళ దూరంలో గల థీమ్‌కాంగ్‌పై వియత్నాంగులు దాడి చేసినప్పుడు వారిని ప్రభుత్వ కార్యాలయాలలో ఎదచేసే సిబ్బంది ఆయుధాలు ధరించి ఎదిరించారు.

వియత్నాంగుల దాడి సమాచారం అందగానే మూడు బెటాలియన్ల దక్షిణ వియత్నాం సైన్యం థీమ్‌కాంగ్ రక్షణకు పంపబడింది.

థీమ్‌కాంగ్‌లో జరిగిన తీవ్ర పోరాటంలో 26 మంది ప్రభుత్వ సైనికులు, 26 మంది వియత్నాంగులు, తొమ్మిది మంది పౌరులు చనిపోయారు.

ఈ దాడిలో ముగ్గురు అమెరికన్ సైనికులు కూడా మరణించారని 27 మంది క్షత్రియ సైనికులు, పోలీసులు కూడ తెలియడంలేదని, గాయపడిన వారిసంఖ్య మొత్తం 102 అని తెలుస్తున్నది. రెండున్నర గంటలు పేపు పోరాటం సాగింది.

గత మూడు రోజుల నుంచి వియత్నాంగులు రాష్ట్రాలు, జిల్లాల కేంద్రాలపై దాడులు చేస్తున్నారు. జైలు కాపాలను పగులగొట్టి ఖైదీలను విడుదల చేయించడానికి వియత్నాంగులు థీమ్‌కాంగ్‌లో చేసిన ప్రయత్నం నిష్ఫలం కాలేదు.

సైగాన్‌కు ఈశాన్యంగా 310 కిలోమీటర్ల దూరంలోగల ఎన్ హా ట్రాంగ్ పట్టణంలో బాంబు పేలుడువల్ల 33 మంది అమెరికన్లు గాయపడ్డారు.



హైదరాబాద్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో కొందరు ప్రతినిధులు

## ఆరబ్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం వాయిదా

### ఆరబ్ లీగ్ కౌన్సిల్ నిర్ణయం

కైరో, జనవరి 9— మొరాకో రాజధాని రబాత్‌లో 17వ తేదీనుంచి జరుపవలసిన అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశాన్ని కొనసాగించం లేకుండా వాయిదా వేయుటకు అరబ్ లీగ్ కౌన్సిల్ నిర్ణయించింది.

ఈ సమాచారాన్ని వాయిస్ ఆఫ్ ది అరబ్ రేడియో ప్రకటించింది.

అరబ్ లీగ్ కౌన్సిల్ సమావేశం చేసిన ప్రకటన కొత్త తేదీ నిర్ణయించి అరబ్ రాజ్యాలలో సంప్రతించడానికి మొగ్గుకొనుట నియోగించినట్టు వెలడిస్తున్నది.

సంప్రతింపుల మీద తమ అరబ్ రాజ్యాలకు ఎక్కువ వ్యవధిని ఇచ్చి నిమిత్తం ఈ సమావేశాన్ని వాయిదా వేయవలసినదని లిబియా దాదాపు ఈజిప్టు కోరింది.

రాబత్‌లో జరుగవలసిన ఈ సమావేశం పట్ల పొరుగు అరేబియా ఉత్సాహాన్ని కనబరచలేదు సిరియా దీనికి హాజరుకానని తెలిపింది. కనీసం నాలు, ఐదు నెలల వరకు శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశంలేదని ఎక్కువ మంది భావిస్తున్నారు.

అరబ్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం పశ్చిమ ఆసియా పరిస్థితి, గత జూన్‌లో జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్ ఆక్రమించిన అరబ్ భూభాగాలనుంచి దాన్ని ఖాళీచేయించడం గురించి జరగవలసిన అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ జరుపడం.

ఎమెన్ అంతర్యుద్ధంలో ఈజిప్టు పాత్రను ముందుగా స్పష్టం చేయాలని. అప్పుడే ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనవలసివుంటుందని కొరోడి అరేబియా తెలిపింది.

### ఇజ్రాయెల్ విమానాలదాడి

అమ్మాన్, జనవరి 9— జోర్డాన్ నదికి తూర్పున పన్నెండు మైళ్ళదూరంలో గల ప్రాంతాలపై మూడు ఇజ్రాయెలీ విమానాలు దాడిచేసినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి గత రాత్రి తెలిపారు.

జోర్డాన్ నది నిడ్డికి ధాటావు 20 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఇజ్రాయెలీదళాల పరస్పరం కాల్పులను జరుపుకున్నాయి. ఈ కాల్పులు ఉధృతంగానే జరిగాయనితెలుస్తున్నది. శతఘ్నులను, టాంకులను వినియోగించినట్టు ఇజ్రాయెల్ ప్రకటన తెలుపుతున్నది.

### ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

టెక్సాస్, జనవరి 9—పశ్చిమ ఆసియా లోను, వియత్నాం అంతటను శాంతికాముకులని, శాంతిపరిరక్షణకోసం తమ ప్రభుత్వం కృషిచేయగలదని ప్రెసిడెంట్ జాన్సన్ గత రాత్రి ప్రకటించారు.

ఇజ్రాయెల్ ప్రధాని లెవి ఎష్కోల్ గౌరవార్థం ఇచ్చిన విందులో మాటాడుతూ ప్రెసిడెంట్ జాన్సన్ పై విధంగా తెలిపారు.

ఇజ్రాయెల్ ప్రధాని అమెరికా అధ్యక్షులతో పశ్చిమ ఆసియా సమస్య, ఇజ్రాయెల్ ఆక్రమణ క్రింద గల అరబ్ భూభాగాల భవిష్యత్తు గురించి సంప్రతించడానికి ఇక్కడకు వచ్చారు.

ఇజ్రాయెల్ దాని పొరుగు దేశాలమధ్య శాంతి నెలకొనగలదని ప్రెసిడెంట్ జాన్సన్ ఆశించారు.

### భద్రతాసంఘానికి ఫిర్యాదు

న్యూయార్క్, జనవరి 9— ఇజ్రాయెల్ పొరుగుపైన జార్డాన్ ప్రభుత్వం మద్దతుతో అరబ్‌లు దాడులను జరుపుతున్నారని, ఆస్తి ప్రాణాలకు నష్టాన్ని కలిగిస్తున్నారని భద్రతా సంఘానికి ఇజ్రాయెల్ ప్రతినిధి గైడెన్ రాఫాల్ ఫిర్యాదు చేశారు.

## దూర పాశ్చాత్యంలోని బ్రిటిష్ సైన్యాలు

### త్వరపడి ఉపసంహరణ కూడదని సింగపూర్ ప్రధాని హెచ్చరిక

లండన్, జనవరి 9—బ్రిటన్ దూర ప్రాశ్చాత్యంలో గల తన సైన్యాల ఉపసంహరణలో త్వరపడదేయడం సింగపూర్ బ్రిటన్‌తో గల ఆర్థిక సంబంధాలను తెగ తెంపులు చేసుకొని జపాన్ లాంటి ఇతర దేశాలతో తన సంబంధాలను అభివృద్ధి పరచుకొనవలసి వచ్చుందని సింగపూర్ ప్రధాని లీకువాన్ యు పేర్కొన్నారు.

సింగపూర్ ప్రాంతాలలో తమ దేశపు స్టెర్లింగ్ నిల్వలను చాలా వదలివేయవలసి వస్తుందని లీ అన్నారు. సింగపూర్ మలేసియాలకు కలిసి లండన్‌లో 400 నుంచి 500 కోట్ల పౌండ్ల స్టెర్లింగ్ నిల్వలున్నాయని ఆయన తెలిపారు.

## బీహారు రాజకీయ పరిస్థితి

# "దళ్ ప్రభుత్వానికి ఇప్పుడుకూడా మెజారిటీ"

### కాంగ్రెస్, శోషిత్‌దళ్ బలం 145 కంటె లేదని ఎస్.ఎస్.పి. మంత్రి ప్రహ్లాద్‌సింగ్ ప్రకటన

పాట్నా, జనవరి 9— బీహారు అసెంబ్లీలో అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌కు ఇప్పటికీ మెజారిటీ ఉన్నదని రాష్ట్ర సాంకేతిక స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీ భోలాప్రసాద్‌సింగ్ (ఎస్. ఎస్. పి.) నిన్న ఇక్కడ అన్నారు.

318 మంది సభ్యులుగల అసెంబ్లీలో ఎక్కువలో ఎక్కువ కాంగ్రెసు-శోషిత్ దళ్ బలం 145 కంటె ఎట్టి పరిస్థితులలోను మించి వుండదని, ఈ విషయం 18వ తేదీన అసెంబ్లీ సమావేశంలో తెలిపోగలదని ఆయన అన్నారు.

అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి గవర్నరు పట్టుం ఇవ్వకపోతే ప్రభుత్వం కాంగ్రెసు చేసే ప్రచారం మోసంతో కూడుకుందని శ్రీ సింగ్ అన్నారు. సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వం పడిపోతే బీహారులో రాష్ట్రపతి పాలన వస్తుందని. మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. కాబట్టి శ్రీ బి. పి. మండల్, కాంగ్రెసు నాయకులు చేసే ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన అన్నారు.

కాంగ్రెసు ప్రతిపక్షం వహిస్తున్న ఈ అల్లర్లలో మంత్రా మాజీ కాంగ్రెసు మంత్రులు అయిగురిపైన జరుగుతున్న దర్యాప్తును నిమ్మళించడానికి ఉద్దేశించినట్టి శ్రీ సింగ్ అన్నారు.

### మాజీ కాంగ్రెసు మంత్రులపై ఆరోపణలు

అరుగురు మాజీ కాంగ్రెసు మంత్రులపై వచ్చిన ఆరోపణలలో ఇప్పటివరకు 100 స్పష్టమైన ఆరోపణలకు తుది రూపం ఇవ్వడం జరిగిందని, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి.ఎల్. వెంకటరామ అయ్యర్ అధ్యక్షతన ఏర్పడిన ఎక్ సత్య నిర్ధారణ సంఘానికి వాటిని 16వ తేదీన సమర్పించడం జరుగుతుందని శ్రీ భోలా ప్రసాద్ సింగ్ అన్నారు. మరొక రెండు డజన్ల ఆరోపణలకు ఈ వారంలో తుది రూపం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీ పృష్ఠిచిన అవినీతి పరిస్థితి దర్యాప్తు సత్వరంగా జరగడానికి ప్రతి బంధకంగా తయారైందని ఆయన అన్నారు. అధికారి అధికారులు కొందరు మాజీ కాంగ్రెసు మంత్రులతో సరికై దర్యాప్తుకు అవరోధం కలిగించుతున్నారని ఆయన అన్నారు.

దర్యాప్తు అనంతరం బీహారులో ప్రజాజీవితం నిష్కల్మషంగా ఉండగలదని ఆయన అన్నారు. అయ్యర్ కమిషన్‌కు దర్యాప్తు నిమిత్తం 1.58 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు శ్రీ భోలాప్రసాద్ సింగ్ చెప్పారు.



ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాన కార్యదర్శి సాదిక్ అలీ

## ఆర్థిక వనరుల పెంపుదలకు కృషి

### ఉపరాష్ట్రపతి ఉద్బోధ

జంషెడ్‌పూర్, జనవరి 9— ప్రభుత్వం అజమాయిషీ వంటి పరిధి కంట్రోల్స్ విధింపు ద్వారా కాకుండా వనరులను ఇతోధికం చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని ఉప రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నిన్న ఇక్కడ సూచించారు.

ప్రధానమైన ఆర్థిక విధానం కేవలం రాజకీయ చర్చల పరిధిలోగా మాత్రమే సాధ్యమయ్యేది కాదని ఉపరాష్ట్రపతి అన్నారు. ఆర్థిక విధానం అనేదంగా రూపొందించబడే పక్షంలో, జాతీయ ఆర్థిక, ప్రామాణిక వ్యవస్థ ప్రస్తుత ప్రయోగాత్మక దశలోనే నుండిపోగలదని ఆయన వివరించారు. ఆ విధమైన ప్రయోగాత్మక వ్యవస్థవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఆశించినంతగా అభివృద్ధి చెందజాలదని ఉపరాష్ట్రపతి అన్నారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ బీహారు శాఖ సభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వం స్వయంగా ఏ పద్ధతిగా వున్నప్పటికీ ఎర్రశ్రమల పరిస్థితి నివారణకు, రాజకీయ విషయములు అవరోధంగా వుండరాదని ఆయన అన్నారు.

## తూర్పు పాకిస్తాన్‌లో మరికొన్ని అరెస్టులు

### స్వతంత్ర ప్రతిపత్తికావాలనే వారిపై పాక్ ప్రభుత్వం చర్య

కృష్ణనగర్, జనవరి 9— పశ్చిమ పాకిస్తాన్ నుంచి తూర్పు పాకిస్తాన్ విడిపోవాలని ప్రయత్నం చేస్తున్నారనే అరోపణపై తూర్పు పాకిస్తాన్‌లో వివిధ ప్రాంతాలలో మరికొన్ని అరెస్టులు జరిగినట్లు పరిహద్దులు దాటి ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారనే అరోపణను పురస్కరించుకొని గత రెండు రోజులలోను ఎస్కోర్ జిల్లాలో 50 మందికిపై అరెస్టులు జరిగాయి. అరెస్టయినవారిలో పాకిస్తాన్ మాజీ రక్షణ మంత్రి శ్రీ భుట్టో అనుయాయులు కూడా వున్నారని తెలుస్తున్నది.

గట్టి భద్రతాచర్యలు తీసుకోబడినప్పటికీ తూర్పు పాకిస్తాన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కావాలనికోరే పోస్టర్లు ఎస్కోర్, ఖుష్టియా జిల్లాలో వివిధ ప్రాంతాలలో వెలిశాయని పరిహద్దులు దాటి నాడియా జిల్లాలో ప్రవేశించిన కొందరు వ్యక్తులు చెప్పారు.

## నల్లజెండాలప్రదర్శన జరిపిన ప్రతిపక్ష నాయకులు

### జ్యుడిషియల్ కస్టడీలో వుంచాలని సిటీ మేజిస్ట్రేట్ ఆదేశం

హైదరాబాద్, జనవరి 9 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న ఇక్కడికు వచ్చినప్పుడు నల్లజెండాల ప్రదర్శన జరిపి, సందర్భంగా అస్తవ్యస్తం శ్రీయుతులు మక్తుం మొహియుద్దీన్, సుల్తాన్ సలాహుద్దీ ఒవైసీ (ఎమ్మెల్సీ), దేవేంద్రపురి గోస్వామి మరి 21 మందిని జ్యుడిషియల్ కస్టడీలో వుంచాలని సిటీ మేజిస్ట్రేటు ఆదేశించారు.

వీరిపై నేడు డాక్టిసిటీ దాఖలు చేయవలసిందిగా పోలీసులను కోర్టు ఆదేశించింది.

## ఉత్తరప్రదేశ్ శాసనమండలి ముందు విద్యార్థుల ప్రదర్శన

లక్నో, జనవరి 9— లక్నో యూనివర్సిటీతోసహా వివిధ ఉన్నతవిద్యాసంస్థలకుచెందిన సుమారు పదివేలమంది విద్యార్థులు నిన్న శాసనమండలి ముందుకు ఊరేగింపుగా బయలుదేరి వెళ్ళి ఇంగ్లీషు వ్యతిరేక అందోళన సమయంలో అరెస్టుచేయబడిన వారిని విడుదలచేయవలసిందిగా కోరారు.

విద్యార్థుల కోర్కెలను పరిశీలించడానికి యూనివర్సిటీలను, మరికొన్ని కాలేజీలను సమ్మె జరపబడింది.

ప్రారంభంలో వారు యూనివర్సిటీఆవరణలో సమావేశం జరిపి అనంతరం శాసన మండలి వైపు ఊరేగింపుగా వెళ్ళారు.

# హరియానా కాంగ్రెసు పార్టీ నాయకత్వం

### శ్రీ శర్మ అభ్యర్థిత్వానికి గట్టి వ్యతిరేకత

### క్రిందటి ఎన్నికలలో అపజయాలకు ఆయన బాధ్యుడని పి. సి. సి. అధ్యక్షుని అభిప్రాయం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 9— హరియానా నుంచి కాంగ్రెసు మహాసభకు వచ్చిన ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి శ్రీ భగవత్‌దయాళ్ శర్మ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు.

వారు ఇక్కడ కాంగ్రెసు అగ్రనాయకులలో కొందరిని కలుసుకొని, రాష్ట్ర రాజకీయ పరిస్థితిని వివరించారు.

వచ్చే మే నెలలో హరియానాలో జరగనున్న ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామ్ కిషన్ గుప్తాతో సంప్రతింపులు జరిపిన తర్వాతనే నిర్ణయించాలని వారు అభ్యర్థించారు.

హరియానాలో కాంగ్రెసేతర పక్షాల విజయానికి శ్రీ శర్మ విధానాలు కారణమని, ఆయన క్రిందటి ఎన్నికలలో హరియానా కాంగ్రెసు నాయకులను బాహాటంగా వ్యతిరేకించి, ప్రముఖ భ్రాంతులను కాపాడారని శ్రీ గుప్తా అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ శర్మ విధానాలవల్ల కాంగ్రెసువాదులు పార్టీలోనుండి చీలిపోయి, ప్రతిపక్షంలో చేరగలరనికూడా శ్రీ గుప్తా భావిస్తున్నారు.

క్రిందటి జనవరి ఎన్నికలలో కాంగ్రెసు అపజయాలకు, పార్టీలో చీలికలకు గల కారణాలగురించి విచారణ జరిపే కమిటీ ఒక కమిటీని నియమించడానికి ఇటవల హరియానా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ గుప్తాకు అధికారమిచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ కమిటీ త్వరలో నియమితం కాగలదని భావిస్తున్నారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని సాధించడానికి వీలుగా పార్టీలో చీలికలను నివారించడానికి తీసికోవలసిన చర్యలను సూచించవలసిందిగా కమిటీని కోరగలరని భావిస్తున్నారు.

హరియానా అగ్రనాయకులలో కొందరి భావాలను, ఆశయాలను శ్రీ శర్మ ఆదేశించడాన్ని కార్యవర్గం వితీతంగా విమర్శించింది.

పార్టీలో అందరికి ప్రాతినిధ్యం వుండే విధంగా హరియానా కాంగ్రెసును పనిచేసే నాయకత్వాన్ని ఏర్పరచాలని కార్యవర్గంలో కొందరు సూచించినట్టు కూడా తెలుస్తున్నది.

## సమితి వాణిజ్య, అభివృద్ధి విషయాల సభ

న్యూయార్క్, జనవరి 9— సమితి వాణిజ్య అభివృద్ధి విషయాల సభలో పాల్గొనడానికై దక్షిణ ఆఫ్రికా పోస్టుగారి దేశాల ప్రతినిధులకు వీసాలను ఇవ్వడం కన్నా ప్రత్యామ్నాయం కానరావడంలేదని భారతదేశం ఆఫ్రికా, ఆసియా రాజ్యాలకు తెలిపింది.

ఢిల్లీలో ఫిబ్రవరి మొదటి తేదీ నుంచి సమితి వాణిజ్య అభివృద్ధి విషయాల సభలు జరుగుతాయి.

సమితిలోని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులకు ఈ సమాచారాన్ని అందచేశారు.


## భీమవరం మునిసిపాలిటీ

### ప్రకటన

భీమవరం మునిసిపాలిటీ 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టమునందలి సెక్షను 114 ననుసరించి భీమవరం పురపాలక సంఘము వారిచే దీనిలో సవరించబడిన సవరణలూ వున్న అడ్వర్‌టైజ్‌మెంటులపై అడ్వర్‌టైజ్‌మెంటు టాక్సును ది 24.7.1967 వ తేదీ గల నెం. 470 M.A కు గల ప్రభుత్వ ఉత్తర్వులలో చెప్పబడిన గరిష్ఠ రేటు ప్రకారము విధించుటకు ది. 20.11.1967 వ తేదీ నెం. 449 కు తీర్మానములో అంగీకరించి యున్నారని ఇందు మూలమున పరచు చట్టము నందలి సెక్షను 81 ప్రకారము తెలియజేయడమైనది. ఇందుకు సంబంధించినవారు ఈ ప్రచురణ తేదీ లగాయితు నెల రోజులలోపల వారి అభ్యంతరములు లేక అక్షేపణలుగాని మునిసిపల్ ఆఫీసుకు చేరులాగున సమర్పించినచో పురపాలక సంఘము వారిచే నిర్ధారించబడునని ఇందుమూలము ప్రచురింపబడినది.

కె. సత్యనారాయణ,
సెక్రటరీ—ఇన్‌ఛార్జి.

### ఎనెక్చర్

వార్తాపత్రికలలో ప్రచురించిన అడ్వర్‌టైజ్‌మెంట్లు కాని అడ్వర్‌టైజ్‌మెంట్ పై పన్ను గరిష్ఠ రేట్లు.

| వ. నం. | వివరాలు | సంవత్సరానికి పన్ను గరిష్ఠ మొత్తం |
|---|---|---|
| 1. | లాంచీలు, బిల్డింగ్, గోడలు, హోర్డింగులు ఫ్రేమ్, పోస్టు, స్ట్రక్చర్ మున్నగువాటిపై విద్యుత్ ప్రకాశంలేని అడ్వర్‌టైజ్‌మెంట్ | |
| | ఎ) 1.00 చదరపు మీటరు వరకు గల స్థలానికి | 18.00 |
| | బి) 1.00 చదరపు మీటర్ మించి 2.50 చదరపు మీటరు వరకు గల స్థలానికి | 30.00 |
| | సి) అదనంగావుండే ప్రతి 2.50 చదరపుమీటర్ల స్థలానికి లేదా అందులో కొంత భాగానికి | 30.00 |
| 2. | ఎద్దులు, గుర్రాలు లేదా ఇతరజంతువులు లాగే బండ్లు మనుషులు లాగే బండ్లు. లేదా సైకిల్ లేదా ఇతర వాహనాలు లేదా ట్రామ్ రుల్‌పై పేపే విద్యుత్ ప్రకాశం లేని అడ్వర్‌టైజ్‌మెంట్లు | |
| | ఎ) 5.00 చదరపుమీటర్ల వరకు గల స్థలానికి | 120.00 |
| | బి) అదనంగావుండే ప్రతి 5.00 చదరపు మీటర్ల స్థలానికి లేదా అందులో కొంత భాగానికి | 120.00 |
| 3. | వాహనాలపై పేపే విద్యుత్ ప్రకాశంతో వుండే అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులు : | |
| | ఎ) 5.00 చదరపు మీటర్ల వరకు గల స్థలానికి | 240.00 |
| | బి) అదనంగావుండే ప్రతి 5.00 చదరపుమీటర్ల స్థలానికి లేదా అందులో కొంత భాగానికి | 240.00 |
| 4. | కాంటవుచ్ బోర్డుమెన్‌లపై పేపే విద్యుత్ ప్రకాశం లేని అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులు | |
| | ఎ) విస్తీర్ణంలో 1.00 చదరపు మీటరుకు మించని ప్రతి బోర్డుకు | 24.00 |
| | బి) విస్తీర్ణంలో 1.00 చదరపుమీటర్‌కు మించిన మరియు 2.50 చదరపు మీటర్లవరకు గల ప్రతి బోర్డుకు | 48.00 |
| | సి) ప్రతి బోర్డుకు అదనంగావుండే ప్రతి 1.00 చదరపు మీటరుకు లేదా దానిలో కొంత భాగానికి | 24.00 |
| 5. | కాండవుచ్ బోర్డుమెన్‌లపై పేపే విద్యుత్ ప్రకాశం గల అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులకు | |
| | ఎ) 1.00 చదరపు మీటరుకు మించని ప్రతి బోర్డుకు | 60.00 |
| | బి) 1.00 చదరపు మీటరుకు మించిన మరియు 2.50 చదరపు మీటర్లవరకు గల ప్రతి బోర్డుకు | 96.00 |
| | సి) అదనంగావుండే ప్రతి 1.00 మీటరు ప్రాంతానికి లేదా అందులో కొంత భాగానికి | 48.00 |
| 6. | లాండ్, బిల్డింగ్, గోడ లేదా హోర్డింగ్ ఫ్రేమ్, పోస్టు స్ట్రక్చర్‌లు మున్నగువాటిపై పేపే విద్యుత్ ప్రకాశం గల అడ్వర్‌టైజ్‌మెంట్లు | |
| | ఎ) 0.20 చదరపు మీటర్లవరకు గల స్థలానికి | 24.00 |
| | బి) 0.20 చదరపు మీటర్లకు మించిన మరియు 0 50 చదరపు మీటర్ల వరకు గల స్థలానికి | 48.00 |
| | సి) 0.50 చదరపు మీటర్ల మంది 2.50 చదరపు మీటర్ల వరకు గల స్థలానికి | 60.00 |
| | డి) అదనంగావుండే ప్రతి 2.50 చదరపు మీటర్లకు లేదా అందులో కొంత భాగానికి | 60.00 |
| 7. | లాంతరు స్థంభాలు లేదా అదే విధమైన పద్ధతులలో ప్రజల దృష్టికి పబ్లిక్ ప్రదేశాలలో తెరపై ప్రదర్శించే అడ్వర్‌టైజ్‌మెంట్ : | |
| | ఎ) 0.50 చదరపు మీటర్లవరకు గల స్థలానికి | 96.00 |
| | బి) 0.50 చదరపు మీటర్లకు మించిన మరియు 2.50 చదరపు మీటర్ల వరకు గల స్థలానికి | 120.00 |
| | సి) అదనంగావుండే ప్రతి 2. 0 చదరపు మీటర్లకు లేదా అంద

## గుంటూరు మ్యునిసిపాలిటీ

## ప్రకటన

28-12-67 తేదీ గల గుంటూరు మ్యునిసిపల్ కౌన్సిల్‌వారియొక్క 385 మరియు 387 నెం. బిల్లుగల తీర్మానముల ననుసరించి 1-4-1968 తేదీ నుండి గుంటూరు మ్యునిసిపల్ హద్దులలో ఈ దిగువ పేర్కొనబడిన పన్నులు విధించుటకుగాను 1965వ సం. వు ఆంధ్రప్రదేశ్ మ్యునిసిపాలిటీల చట్టముయొక్క 81వ సెక్షను ననుసరించి ఈ నోటీసు ప్రకటింపబడినది.

గుంటూరు మ్యునిసిపాలిటీలో 1965వ సం. వు ఆంధ్రప్రదేశ్ మ్యునిసిపాలిటీ చట్టము ననుసరించి 1.4.1968 తేదీనుండి ఈ దిగువ షెడ్యూళ్ళలో తెల్పిన ప్రకారము పన్నులు విధించి వసూలు చేయుటకు ఉద్దేశింపబడినవి. పైన పన్నులు విధించు విషయంలో ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయతు ఒక నెల రోజులలోగా అట్టి ఆక్షేపణలను వ్రాతపూర్వకముగా గుంటూరు మునిసిపల్ కార్యదర్శి గారికి దాఖలు చేసుకొనవచ్చును. సకాలములో రాని ఆక్షేపణలు పరిశీలింపబడవు.

### షెడ్యూలు — 1

వృత్తిపన్ను : 1965వ సం. వు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క 96వ సెక్షన్ మరియు 2వ షెడ్యూలులోని 17 (1) మరియు (2) రూలు ననుసరించి గుంటూరు మునిసిపల్ పరిధిలో వివిధ వ్యాపారములు లేక వృత్తులపై విధించు పన్నులు. వ్యాపారములు లేక వృత్తులు లేక ఉద్యోగములు చేయు వ్యక్తులపైన సంపత్సర ఆదాయముమీద ఈ క్రింది పట్టికలో చూపిన ప్రకారము సంవత్సరపు వృత్తిపన్నును విధించుటకు నిర్ణయించబడినది.

| తరగతి నెంబరు | ప్రస్తుతపు అర్థ సం.వు ఆదాయము | ప్రస్తుతమున్న అర్థసం.వు పన్నునెం. | తరగతి సంవత్సరపు ఆదాయము | సంవత్సరపు 1.4.68 నుండి విధించుటకు నిర్ణయించబడిన సంవత్సరపు పన్ను. |
|---|---|---|---|---|
| i | రు. 15000 లకు మించిన | రు 125.00 | i రు. 30000లకు మించిన | రు. 250.00 |
| ii | రు. 12000 లకు మించి రు 15000లకు మించనిచో | రు. 100-00 | ii రు. 26000 లకు మించి రు. 30000లకు మించనిచో | రు. 220-00 |
| iii | రు. 9000 లకు మించి రు. 12000లకు మించనిచో | రు. 75-00 | iii రు. 24000 లకు మించి రు. 26000లకు మించనిచో | రు. 200-00 |
| iv | రు 6000 లకు మించి రు. 9000 లకు మించనిచో | రు. 50 00 | iv రు. 22000 లకు మించి రు. 24000లకు మించనిచో | రు. 170-00 |
| v | రు. 4800 లకు మించి రు. 6000 లకు మించనిచో | రు. 25-00 | v రు. 20000 లకు మించి రు. 22000లకు మించనిచో | రు. 160-00 |
| vi | రు. 3000 లకు మించి రు. 4800 లకు మించనిచో | రు. 12-00 | vi రు. 18000 లకు మించి రు. 20000లకు మించనిచో | రు. 150-00 |
| vii | రు 1800 లకు మించి రు 3000 లకు మించనిచో | రు. 6-00 | vii రు. 16000 లకు మించి రు. 18000లకు మించనిచో | రు. 140-00 |
| viii | రు. 1200 లకు మించి రు. 1800 లకు మించనిచో | రు 4-00 | viii రు. 14000 లకు మించి రు. 16000లకు మించనిచో | రు. 130-00 |
| ix | రు. 600 లకు మించి రు. 1200 లకు మించనిచో | రు. 2-00 | ix రు. 12000 లకు మించి రు. 14000లకు మించనిచో | రు. 100-00 |
| | | | x రు. 9600 లకు మించి రు. 12000లకు మించనిచో | రు. 60.00 |
| | | | xi రు. 7200 లకు మించి రు. 9600 లకు మించనిచో | రు. 30-00 |
| | | | xii రు. 6000 లకు మించి రు. 7200 లకు మించనిచో | రు. 24-00 |
| | | | xiii రు. 3600 లకు మించి రు. 6000లకు మించనిచో | రు. 16-00 |
| | | | xiv రు. 2400 లకు మించి రు. 3600లకు మించనిచో | రు. 8.00 |
| | | | xv రు. 1200 లకు మించి రు. 2400లకు మించనిచో | రు. 4-00 |

### షెడ్యూలు — 2

ఇండ్లు, వాహనములు, జంతువులపై పన్ను : 1965వ సం. వు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క 103, 113 సెక్షనులు మరియు 2వ షెడ్యూలులోని 21 (1) రూలు ననుసరించి గుంటూరు మ్యునిసిపల్ పరిధిలో వుండబడిన లేక ఉపయోగించబడుచున్న వాహనములు మరియు ఇండ్లు మరియు జంతువులపై ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా సంవత్సరపు పన్నులు విధించుటకు నిర్ణయించబడినది.

| వరిసె నెం. | పన్ను విధించుటకు పర్తియిలబడిన వాహనములు లేక ఇండ్లు వివరములు | ప్రస్తుతమున్న అర్థసం.వు.పన్ను | 1.4.1968 నుండి విధించుటకు నిర్ణయించబడిన సంవత్సరపు పన్ను |
|---|---|---|---|
| | | యం | రు. |
| 1. | ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడు రిక్షాలు లేక రిక్షాలకు బదులుగా అందులకు సమమైన మరి ఏ యితర సామానులతో గాని నిర్మింపబడిన ప్రతి నాలుగు చక్రములు బండి | 10/- | 20/- |
| 2. | ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడు రిక్షాలు లేక రిక్షాలకు బదులుగా అందులకు సమమైన మరి ఏ యితర సామానులతో గాని నిర్మింపబడిన ప్రతి రెండు చక్రములు బండి | 5/- | 10/- |
| 3. | ప్రతి సైకిలు రిక్షా | 3/- | 6/- |
| 4. | ప్రతి సైకిలు లేక ట్రైసికిలు | 2/- | 4/- |
| 5. | విద్యుయొక్క పరాంబ్యులేటరు లేక త్రోపుకొనిపోయే కొట్టియు రిక్షాలతో గాని లేక రిక్షాలకు బదులుగా అందులకు సమమైన మరి ఏ యితర సామానులతో గాని నిర్మింపబడిన ప్రతి యితరమగు బండి | 3/- | 6/- |
| | జంతువుల పన్ను | | |
| 1. | ప్రతి పశువుకు | 12/- | 24/- |
| 2. | ప్రతి ఒంటె | 6/- | 12/- |
| 3. | ప్రతి గాడిద | 0-50 | 1/- |
| 4. | ప్రతి పొట్టేలు | 0-50 | 1/- |
| 5. | ప్రతి పంది | 0-50 | 1/- |
| 6. | ప్రతి కుక్క | 0-50 | 1/- |
| | బండ్ల పన్ను | | |
| 1. | ప్రతి బండికి | 2/- | 4/- |

మరా :- పైన పేర్కొనబడిన పన్నులుగాక సంవత్సరమునకు ఒక్కొక్క వాహనము, బండికి నిబంధనంగు ఫీజు క్రింది 4.14 పైసలు అధికముగా వసూలు చేయబడును.

(సం) టి. కూర్ లాల్,
సెక్రటరీ.

## కాంగ్రెసు విషయ నిర్ణయ సభ

# స్వల్పమైన మార్పులతో రాజకీయ తీర్మానానికి సమ్మతి

## సంస్థను పటిష్ఠం చేయడానికి తీసుకొనదగు చర్యలనుగురించి ఉపసంఘం పరిశీలన

### శ్రీ ఎస్.కె. పాటిల్ జవాబు తర్వాత సవరణల ఉపసంహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్‌నగర్, జనవరి 9— రెండు స్వల్పమైన మార్పులతో రాజకీయ తీర్మానాన్ని కాంగ్రెసు విషయనిర్ణయ సభ నేడు ఆమోదించింది. శ్రీ చంద్రశేఖర్ ఒక్కరే రాజకీయ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

చర్చ సందర్భంలో శ్రీమతి శారదాముఖర్జీ కాంగ్రెసు సంస్థ నిర్వహణ తీరును తీవ్రంగా విమర్శించారు.

చర్చను ముగిస్తూ శ్రీ ఎస్. కె పాటిల్ మాట్లాడుతూ రాజకీయ తీర్మానానికి ప్రతిపాదించిన అనేక సవరణలలో వ్యక్తమయిన భావాలతో అయన ఏకీభవించారు. కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ విడుదలించే ఉపసంఘం కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేయడంగురించి సమగ్రంగా పరిశీలించ గలదని శ్రీ పాటిల్ హామీఇచ్చారు.

శ్రీమతి శారదాముఖర్జీ ప్రసంగిస్తూ కాంగ్రెసు నేడు ప్రజాస్వామ్య విరుద్ధ ధోరణులను ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. అగ్రనాయకులు తమకు అనుకూలంగా వుండేందుకు ఎన్నికలకు బదులు ఏకాభిప్రాయ సాధనకు కృషి చేస్తున్నారని అమె అన్నారు.

కనీసం కాంగ్రెసు వర్కింగ్ కమిటికి జరిగే ఎన్నికలను కూడా విజారించడానికి ప్రయత్నిస్తున్నారని అమె అన్నారు. అధికారంలో వున్న కాంగ్రెసు, కానక పథకం ద్వారా పరిపాలన నిర్వహణకంటె అధికారంద్వారా కొనసాగిందడంవల్ల శ్రద్ధ వక్తులను ప్రదర్శిస్తున్నదని అమె అన్నారు.

శ్రీ పాటిల్ ప్రసంగం తనంతరం 58 సవరణలను ఉపసంహరించుకొనడం జరిగింది.

ఇతర పార్టీలమీద కోపోద్రిక్తతలను ప్రదర్శించడానికి బదులు రాష్ట్రాంగంలో పొందుపరచిన విధులకు పరిధిన ప్రమాదాన్ని తొలగించడానికి ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలో విశ్వాసమున్న ప్రతిపక్షాలతో అన్ని రాజకీయపార్టీల సహకారాన్ని అర్థించడం మంచిదని శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు.

శ్రీ మిశ్రా ఈ మేరకు ఒక సవరణను ప్రవేశపెడుతూ ఇండియాలో ప్రజాస్వామం వెంట్రుకవాసలో మన గలుగుతున్నదని అన్నారు. కాంగ్రెసువారీ ఇతర పార్టీలను ఎదిగణనలోకి తీసుకోకుండా ఉండడానికి దేశ ఆర్థికాభివృద్ధి కుంటు పడకుండా ఉండడానికి సమానస్థాయి చింతనా ధోరణిగల పార్టీలతో సమ్మిళిత సంకలనాలు నెరపు కొనడం మంచిదని అయన అన్నారు. అందుచేత ఇతర పార్టీలవల్ల ఉదారవైఖరిని అవలంబించడానికి బదులు తీర్మానంలో చాటిన తీవ్రంగా విమర్శించడంవల్ల అయన ఎదారాన్ని వ్యక్తంచేశారు. కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేయకుండా ఒట్టి కోపోద్రిక్తతను ప్రదర్శించి లాభంలేదని అయన అన్నారు. గత జనరల్ ఎన్నికలలో పార్టీ గట్టి దెబ్బతిన్నప్పటికి కాంగ్రెసువారిలో ఎటువంటి మార్పు రాలేదని అయన అన్నారు.

దేశ పరిస్థితి అత్యంత క్లిష్ట సమయం అనన్నమైనప్పుడు, ప్రజాస్వామ్య ప్రమాదానికి గురి చేయబడినప్పుడు దాన్నపట్ల ఉదాసీన వైఖరిని అవలంబించడంకంటె పరిస్థితులను సంద్దిదాలని ఇతర పార్టీలతో సహకరించడానికి కాంగ్రెసు ప్రయత్నించాలని శ్రీ మిశ్రా అన్నారు. తీర్మానం మూడో యిదా ఎ. యు. సి. పిల్లలు తయారు చేసినట్టు వున్నదని అయన అన్నారు.

కాంగ్రెసువారి బలహీనతలను పరిశీలించడానికి ఒక రహస్య సమావేశం ఏర్పాటు చేసి వుండవలసిందని అయన అన్నారు.

శ్రీ ముల్లా. సమ్మద మాట్లాడిన శ్రీ విజయసింగ్ నహారీ (స్వతంత్రజాగాలో) ప్రతిపాదించు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి రెండు మూడు నిమిషాల కంటే ఎక్కువ సమయం కేటాయించడకపోవడం పట్ల విచారం వెలిబుచ్చారు. ముఖ్యమైన తీర్మానాల మీద చర్చకు తగిన అవకాశం ఇవ్వకపోతే ఇదంతా ఒక శవలం తమాషా క్రిందికి వస్తుందని అయన అన్నారు.

తమ రాష్ట్రంలో కొందరు జైనాను మాన్ పిండుగాను ప్రకటిస్తూ చేస్తున్న ప్రచారాన్ని గురించి ఈ తీర్మానం ఎటిందు కోకపోవడం ఎట ఎత్తిచెబెంగాల్ సభ్యుడు పదార్థాన్ని వ్యక్తం చేశారు. తూర్పు భారత దేశంలో ఎర్పడిన తీవ్ర పరిస్థితిని పరిగణనలో తీసుకోకపోవడం దృష్టిని తీసుకోలేదని అయన అన్నారు.

కొందరు స్వప్రయోజన పరులు సంస్థలో చేరి తాము సత్వరం డబ్బు సంపాదించుకోడానికి దానిని పనియోగించుకుంటున్నారని ప్రస్తావించి సభ్యుడు శ్రీ డి. ఎం. సిద్దయ్య పేర్కొన్నారు. ప్రజాస్వామిక సోషలిజం లక్ష్యాన్ని కాంగ్రెసువారి సమ్మతంగా నిర్వచించి దానిని అమలు జరపడానికి తీవ్రంగా కృషి చేయకపోతే అది ప్రజలకు మేలు చేయలేదని అయన అన్నారు.

### ప్రజాస్వామ్య విచ్ఛిత్తికి కేరళ, బెంగాల్‌లలో ప్రయత్నం

కేరళ సభ్యుడు డాక్టర్ హెచ్.ఎన్.సిన్హా తన ప్రసంగంలో ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి కేరళలోను, పశ్చిమ బెంగాలలోను తీవ్రయత్నం జరుగుతున్నట్టు అరోపించారు. కేరళలో రాష్ట్రాంగాన్ని విధ్వంసం చేయడానికి నిమిత్తమైన ఎద్దులు ఉపయోగించబడుతున్నాయని అయన అన్నారు. వ్యాయ వ్యవస్థను కూడా వంచించే ప్రయత్నం జరుగుతున్నదని ఈ విషయాలను కేంద్ర హోం మంత్రి పట్టించుకోకుండా ఉండ కూడదని అయన అన్నారు.

కొన్ని పార్టీలు ఎలంటి పథకరూపంలో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కూడా కృషి చేస్తున్నాయని డాక్టర్ అన్సిన్ కాంగ్రెసు సమయ నిర్ణయ సభలు చెప్పారు.

కేరళలో 40 వేల మంది రెడ్ గార్డులు ఎన్నికలలో ఎన్నికలు జరిపే విధంగా ఎన్నికలు జరిగుతున్నదని ఈ విషయాలను కేంద్ర హోం మంత్రి పట్టించుకోకుండా ఉండ కూడదని అయన అన్నారు. వ్యాయ వ్యవస్థను కూడా వంచించే ప్రయత్నం జరుగుతున్నదని ఈ విషయాలను కేంద్ర హోం మంత్రి పట్టించుకోకుండా ఉండ కూడదని అయన అన్నారు.

"అవాస్తవికాలు-అర్థ సత్యాలు"

కేరళ మాజీ గవర్నర్ శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ తన ప్రసంగంలో వాస్తవాలకు దూరంగానూ, అర్థ సత్యాలతోను నిండిన తీర్మానాన్ని తెప్పించడంకు కాంగ్రెసు నాయకత్వాన్ని దుయ్యబట్టారు. తీర్మానాన్ని ఇవ సమర్థించుకొనడంగాని లేక దానిని తిరిగి వ్రాయడంగాని చేయాలని అయిన తీర్మానం ప్రవేశ పెట్టిన వారినికోరారు.

మూడు రాష్ట్రాలలో తప్ప మిగతా రాష్ట్రాలలో ఒక్క పార్టీగా పెద్ద పార్టీ అయినప్పటికి కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వాలను నెలకొల్పాలని అనుకోలేదని తీర్మానంలో చెప్పిన విషయంపరికాదని శ్రీ జైన్ అన్నారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియానాలలో జనరల్ ఎన్నికలు అయిన వెంటనే కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలను నెలకొల్పాలని అయన అన్నారు. తరువాత కానక సభ్యుల పార్టీల మార్పిడివల్ల ఈ ప్రభుత్వాలు పడిపోయాయని అయిన అన్నారు వాస్తవానికి ఆయా రాష్ట్రాలలో ఇతర పార్టీలే కాంగ్రెసుతో చేతులు కలపడానికి ప్రయత్నించలేదని అవి కాంగ్రెసును నాశనంచేయడానికితలపడ్డాయని అయనఅన్నారు

యు పి పెద్ద ప్రంత. కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలను ఈ తీర్మానం విమర్శించుకున్నదని. కాని పశ్చిమ బెంగాలలో కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వంలో చేరే సమయం త్వరలోనే రానున్నదని శ్రీ జైన్ అన్నారు. అలాంటప్పుడు ఆ మాట స్పష్టంగా చెప్పడానికి దానికి సంకోచం దేనికని శ్రీ జైన్ ప్రశ్నించారు. మిశ్రమ మంత్రి వర్గాలలో తప్పేమీలేదని, యూరప్‌లో కూడా అవి ప్రస్తుతం అమలులో ఉన్నాయని అయన అన్నారు.

"ఆత్మ పరామర్శ మృగ్యం"

కాంగ్రెసేతర ప్రభుత్వాల మీద తీర్మానం విరుచుకపడుతున్నదని, కాని కాంగ్రెసు పార్టీ బలహీనతలను సంకోచించడకపోవటంపరించి ఒక్కవాక్యంకూడా తీర్మానంలో లేదని శ్రీ జైన్ అన్నారు. ఇది అత్యహంకార సమ్మతమైన వరకు తప్ప మరింకోటికాదని అయిన అన్నారు. పార్టీలో లోపాలు లేక పోతే దానిని పునర్జీవం జేయవలసిన అవసరం ఎంతమాత్రంలేదని అయిన అన్నారు.

అమలు చేయాలనే లక్ష్యాన్ని విస్మరించి ఉత్కృష్ట ఆదర్శాలను విగ్గరగా ప్రచారంచేయే అవాస్తవిక తీర్మానాలకోసం ఈ తీర్మానం చెందుతుందని శ్రీ జైన్ అన్నారు.

నాయకత్వం వాగ్దానభంగం

ఆర్థిక రంగంలో చేసినవాగ్దానాల నుంచి పార్టీ నాయకత్వం వెనుకంజ వేసిందని శ్రీ జైన్ అన్నారు. దశ మాత్ర పథకాన్ని ఆమోదించిన మీ ఇ అది అలోచించి చేసిన తీర్మానం కాదని శ్రీ సుబ్రహ్మణ్యం వంటి నాయకులు మాటాడుతున్నారని. ఇది చాలా ఆశ్చర్యంగా ఉందని శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు.

దశ మాత్ర కార్యక్రమాన్ని ప్రతిపాదించిన తీర్మానం వర్కింగ్ కమిటీ సమర్థిత సమావేశంలో తప్పుపడుతుందని. ఆ కమిటీలో శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఉన్నారని అయిన అన్నారు. బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయం చేయాలని వర్కింగ్ కమిటీ భావించకపోతే ప్రారంభంలో ఆదేశ తరం ఎతిపిగా ప్రసంగిస్తూ, మార్పు అవసరమా కాదా అన్నది నేడు ప్రశ్న కాదని అవసరమైన మార్పులను కాంగ్రెసు పార్టీ తనుకోళి రాగలదా? అన్నదే ప్రశ్న అని అన్నారు. కాంగ్రెసు, యువజన విద్యార్థులను చూసుకొన్నప్పుడు ఇది సాధ్యమని అయిన అన్నారు.

యువజన కాంగ్రెసును పునర్నిర్మించి, దానిలో కొత్త శక్తి ప్రవేశపెట్టాలని, వ్యక్తి పరమైన విభేదాలవల్ల శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ కరణ్‌సింగ్ కోరారు.

శ్రీమతి శారదా ముఖర్జీ (మహారాష్ట్ర) కాంగ్రెసుపార్టీలో ప్రజాస్వామ్యం మృగ్యమై పోతున్నదన్నారు. ప్రజాస్వామ్యానికి కీలకమైన ఎన్నికల పద్ధతిని వదిలి ప్రమాదము. నిష్పక్షపాతి అయిన బహుళాభిప్రాయ సేకరణను అనుసరిస్తుండడాన్ని అమె ప్రస్తావించారు.

ప్రభుత్వాధికారం కలవారితోనే కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడాన్ని ఇతరులకుకూడా దానిలో పూర్తి ప్రాతినిధ్యం వుండాలని అమె కోరారు.

శ్రీ కరుణ్ తిరుమాన్ (మద్రాస్), కేంద్రమంత్రులు మద్రాసులోని డి. ఎం. కె. ప్రభుత్వాన్ని బొగడుతూ వుండడంపట్ల మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసువారి పరిస్థితి ఇరకాటాన పడిందని, కాంగ్రెసు నాయకులు, కేంద్రమంత్రులు మద్రాసు ప్రభుత్వంపై ప్రశంసలను కురిపించడానికి కోరారు.

### మతతత్వ ప్రమాదం

మౌలానా అసద్ మదానీ మతతత్వం తిరిగి తలఎత్తుతున్నదని, కాంగ్రెసు దాన్ని అణచలేకపోతున్నదని. ఆర్. ఎస్. ఎస్ జనసంఘం లాంటి సంస్థలను కాంగ్రెసు బహిరంగంగా ఖండించాలని కోరారు.

కాంగ్రెసువల్ల, కాంగ్రెసేతర పక్షాలవల్ల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి పట్ల ఏర్పడుతున్న శూన్య భావం ప్రజాస్వామ్యానికి ప్రమాదాన్ని సృష్టించవచ్చని డాక్టర్ వి. కె ఆర్. వి. రావు అన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాల పాలన గురించి విస్తృతి రాయాలున్నా, కాంగ్రెసు కార్యవర్గం దేశానికి సమర్పించిన కార్యక్రమాన్ని శీఘ్రగతిలో అమలుజరుపుకున్నామని అమె సూచించారు.

రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో రాజకీయ సదస్సులను ఎర్పాటు చేయాలని డాక్టర్ రావు కోరారు.

### కాంగ్రెస్ సంస్థ పటిష్ఠీకరణ

రెండు రోజుల పాటు సాగిన చర్చకు శ్రీ పాటిల్ సమాధానమిస్తూ, సభ్యులు ప్రతిపాదించిన 58 సవరణలలో కొన్నింటిని అమోదించారు. కాంగ్రెసు సంస్థలో చేయు వలసిన మార్పుల గురించి కాంగ్రెసు కార్యవర్గం త్వరలో ఒక కమిటిని వేయ గలదని సంస్థను పటిష్ఠం చేయడం, యువజన కాంగ్రెసు వ్యవహారాలు అన్నింటిని ఈ కమిటి పరిశీలించ గలదని అయిన తెలిపారు.

సమావేశం సభ్యులు సూచించినట్టుగా కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు మిగతా పార్టీలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాలను ఎర్పాటు చేసే ఎయత్నం. ఇది చాలా సుపరిణితమైన విషయమని కాంగ్రెసు కార్యవర్గం పార్లమెంటుతోపాటు దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుందని శ్రీ పాటిల్ అన్నారు.

విస్తృత కార్యక్రమంపై మిశ్రమ ప్రభుత్వాలు పనిచేయలేవని, ప్రజాస్వామ్యంలో విశ్వాసం కలిగి, కాంగ్రెసుకు ఉన్న అవగాహన అదర్శాలు పాలనలో కలసి మిశ్రమ ఇష్ట మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పాటు సాధ్యమని శ్రీ పాటిల్ అన్నారు.

రాజకీయ తీర్మానంలో కొన్ని పార్టీల విధేయాంశాలు ఉన్నాయ

# లాల్ బహదూర్ నగర్ లో కాంగ్రెసు మహాసభ దృశ్యాలు



ఎ. ఐ. సి. సి. సభా వేదికపై ఆసీనులైన శ్రీమతి. నిజలింగప్ప, ఇందిరా గాంధి, సుబ్రహ్మణ్యం, బ్రహ్మానందరెడ్డి, జగ్జీవనరాం, చావన్, రామ్ సుభగ్ సింగ్ ప్రభృతులు

లాల్ బహదూర్ నగర్ లో కేంద్ర మంత్రి శ్రీ కంజీ సింగ్, శ్రీ పి. వి. జి. రాజు

విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానంపై ప్రసంగిస్తున్న శ్రీ ఎస్. కె. పాటిల్

కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత ప్రధాని ఇందిరాగాంధితో ముచ్చటిస్తున్న శ్రీ నిజలింగప్ప



ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డితో ముచ్చటిస్తున్న ప్రధాని ఇందిర




రాజకీయ తీర్మానంపై ప్రసంగిస్తున్న శ్రీ సి. సుబ్రహ్మణ్యం


సంక్రాంతి ప్రత్యేక కానుక

5% రిబేటు

"కాప్-ఫాబ్రిక్స్"

చేనేత వస్త్రాల అమ్మకంపై

7-1-1968 నుండి 13-1-1968 వరకు

7 రోజులు మాత్రమే

రూపాయికి 5 పైసలు తగ్గింపుతో

మా అన్ని విక్రయశాలలోను, యీ సమయమునకు అమలు దీంపబడిన అన్ని ప్రత్యేక చేనేత సహకార సంఘములలోను స్వీకరించబడును.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్,
విజయవాడ-3.




విషయ నిర్ణయ సభలో శ్రీయుతులు రామ్‌సుభగ్‌సింగ్, హితేంద్ర దేశాయ్, బ్రహ్మానంద రెడ్డి, మురార్జీదేశాయ్

పధాని ఇందిరకు పుష్పమాలను సమర్పిస్తున్న పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కాకాని


ALIND CABLE

ALIND రీలను ఎప్పిలే ప్రథమ శ్రేణి నాణ్యతే

డి.జి.ఎస్. & డి. రేట్ కాంట్రాక్టు

ఐ.ఎస్.ఐ. సర్టిఫికేషన్ మార్కు

హైర్ టెన్షన్ కేబుల్ అప్రూవ్డ్.

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:

ఓరియంటల్ ఏజన్సీస్

1-8-1, కాచిగూడ రోడ్డు, సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

ఫోన్: 72739 గ్రామ్: "రబ్బర్"

AL164(U-1


## ఆకాశవాణి

### గురువారం, జనవరి 11

#### విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.52 లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగాల నుండి కొన్ని ఘట్టాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 మొహమ్మద్ ఖాంసాహెబ్ : క్లారినెట్ 7.30 సంగీతశకలం. 7.45 గానమధు 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 గ్రామ లక్ష్మి. బాలవిహార్. 6.30 చిత్రతరంగిణి. ఫిల్మ్ సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంకీర్తనలు. 7.45 రాగం, తానం, పల్లవి. 8.30 రేడియో న్యూస్‌రీల్. 8.40 గానమధు. 8.4 లాల్‌బహదూర్ శాస్త్రి కొన్నిమాటలు. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 9.45 గాత్రం. 10.20 భక్తిగీతాలు. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

#### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు. 7.15 విజయవాడ వలె. 7.30 సంగీత శకలం 7.45 సూక్తిముక్తావళి. 7.50 బజారు ధరలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 కమలారామన్ : గాత్రం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం. 6.30 బాలవిహార్. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వెలుగు బాట 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 9.30 లాల్ బహదూర్ పై రూపకం. 9.45 ప్రకటించబడును. 10.20 గాననుధ. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.40 గాత్రావరణ మాధవ. జనగణమన. ప్రసార సమాప్తి.

#### మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళగానం 6.40 ఆంగ్లంలో వార్తలు. 8.00 లాల్ బహదూర్ శాస్త్రి రూపకము 8.15 రెండవ అంతర్జాతీయ తమిళ మహాసభా కార్యక్రమాలు. 10.00 సౌందరం కృష్ణన్ : గాత్రం 10.30 మధురగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం. సా॥ 6.00 విరామసంగీతం. 6.15 స్థానిక ప్రకటనలు. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.00 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 రెండవ అంతర్జాతీయ తమిళ మహాసభా కార్యక్రమాలు 11.00 జనగణమన. ప్రసార సమాప్తి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor Naria Venkateswara Rao